# 17న అనకాపల్లి నూకాంబిక అమ్మవారి జాతర

- నెల పండుగ జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సన్నహాలు
- రాష్ట్ర పండుగ గా గుర్తింపు పొందిన అమ్మవారి ఆలయానికి అధికమైన భక్తుల తాకిడి
- జాతర ను పురస్కరించుకొని అనకాపల్లి లో నెల రోజులుగా అబ్బురపరిచే వివిధ సాంస్కృతిక, కళా ప్రదర్శనలు
- అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అధ్వర్యంలో జాతర మహోత్సవాల నిర్వహణ





**అనకాపల్లి ప్రతినిధి , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** రాష్ట్ర పండుగ గా గుర్తింపు పొందిన అనకాపల్లి నూకాంబిక అమ్మవారి జాతర మహోత్సవం (నెల పండుగ ) ఈనెల 17 న ఘనంగా నిర్వహించడానికి భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. గత నెల కొత్త అమావాస్య పర్వదినాన ఘనంగా ప్రారంభమైన జాతర మహోత్సవాలు నెల రోజులు పాటు కదురమ్యంగా కొనసాగుతున్నాయి. అలాగే జాతర మహోత్సవాలు పురస్కరించుకొని అనకాపల్లి ఎన్టీఆర్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న వివిధ సాంస్కృతిక, కళా ప్రదర్శనలు భక్తులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. సాంస్కృతిక ప్రదర్శన లు తిలకించడానికి వేలాదిగా తరలిరావడంతో అనకాపల్లి లో సందడి వాతావరణం నెలకొంది. కాగా అత్యంత ఘనంగా జరిగే ఈ జాతర మహోత్సవాలు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ అధ్వర్యంలో జనసేన పార్టీ ఇంచార్జి భీమరశెట్టి రామకృష్ణ (రాంకీ ) పర్యవేక్షణలో సాగుతున్నాయి.

### నూకాంబిక అమ్మవారి స్థల పురాణం

సుమారు ఆరు శతాబ్దాల క్రితం కాకతాంబగా వెలిసిన నూకాంబిక అమ్మవారు అనకాపల్లి లో ప్రతిష్టంచబడినట్టు పురాణాలు చెబుతున్నాయి. ఇదిలావుంటే నూకాంబిక అమ్మవారి దేవాలయం 1951 లో దేవదాయ ధర్మదాయ శాఖ అధీనం లోకి వచ్చింది. అప్పటి నుంచి దేవాలయం దినదినాభివృద్ధి చెందుతూ నిత్య యాత్ర గా విరజిల్లుతోంది. 40 వసతి గదులు, అకర్షనీయమైన క్యూ కాంప్లెక్స్, కళ్యాణ మండపం వంటి సౌకర్యాలు కల్పించడం జరిగింది. అలాగే అమ్మవారి నిత్యాన్న ప్రసాదం భక్తులకు ఏర్పాటవుతుంది. అనకాపల్లి నూకాంబిక అమ్మవారు ఉత్తరాంధ్ర జిల్లాల లోనే కాక రాష్ట్రంలో మహిమ గల దేవతగా ప్రసిద్ధి గాంచిన అమ్మవారి జాతర మహోత్సవాలకు 2025 లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల ప్రొత్సహంతో మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ కృషి తో రాష్ట్ర పండుగ గా గుర్తింపు లభించింది.

### జాతర నెలరోజులు వివిధ సాంస్కృతిక, కళా ప్రదర్శన లు

అనకాపల్లి ఎన్టీఆర్ గ్రౌండ్ లో జాతర మహోత్సవాల సందర్భంగా నెలరోజులు పాటు అబ్బురపరిచే విధంగా నిర్వహించే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు పలువుర్ని ఆనందపర్చుతున్నాయి. ఇదిలావుంటే నిత్యం అమ్మవారి దర్శనానికి వచ్చే వేలాది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థాన ఛైర్మెన్ పీలా నాగశ్రీను (గొల్లబాబు), ఈఓ యాళ్ళ శ్రీధర్ ల పర్యవేక్షణ తో పాటు త్రాగు నీరు, పిల్లలకు పాలు అందుబాటులో ఉంటున్నాయి . అలాగే ధర్మకర్తలు పొలిమేర స్వాతి ఆనందకుమార్, సూరే సతీష్ కుమార్, దాడి రవికుమార్, మారిశెట్టి శంకరరావు, కొడుకుల శ్రీకాంత్, కాండ్రేగుల రాజారావు, వడ్డాది మంగ, మజ్జి జానకి శ్రీనివాసరావు, యఱ్రవరపు సంతోషికుమారి నాగేష్, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు తదితరులు అమ్మవారి భక్తులకు అందిస్తున్న సేవలకు ప్రశంశలు వ్యక్తమవుతున్నాయి.





## నాతవరంలో స్పీకర్ అయ్యన్న, హోంమంత్రి అనిత పర్యటన..పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం

**నర్సీపట్నం ,, ఏప్రిల్ 14 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజవర్గం నాతవరం మండల కేంద్రంలో మంగళవారం అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత విస్తృతంగా పర్యటించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరిం చుకుని, నాతవరం ఎస్సీ కాలనీలోని అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా స్థానిక లబ్ధిదారులు ఏర్పాటు చేసుకున్న సోలార్ గృహాన్ని వారు ప్రారంభించారు. వీటితో పాటు నాతవరం, కృష్ణదేవిపేట, గొలుగొండ మండలాల్లో నూతనంగా నిర్మించిన పోలీస్ స్టేషన్ భవనాలను వారు లాంఛనంగా ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, స్పీకర్ అయ్యన్నపాత్రుడి ఆశీర్వాదంతోనే తాను ఈ స్థాయికి ఎదిగానని, ఆయన తన పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తున్నారని కొనియాడారు. నర్సీపట్నం అభివృద్ధికి అయ్యన్న కుటుంబం విశేష కృషి చేస్తోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ



హయాంలో ఆగిపోయిన పోలీస్ స్టేషన్ల నిర్మాణాలను తమ ప్రభుత్వమే పూర్తి చేసిందని, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో దళితవాడలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా ఈగల్ టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో కఠిన చర్యలు తీసుకుంటున్నామని, ఆరు నెలల్లో నియోజకవర్గంలో గంజాయిని నిర్మూలిస్తామని స్పష్టం చేశారు. నేర ప్రవృత్తి కలిగిన రౌడీషీటర్లపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రభుత్వ అధికారులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.






# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి : శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్

**శ్రీకాకుళం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** శ్రీకాకుళం నియోజకవర్గంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా మంగళ వారం ఉదయం స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్‌కు తమ గౌరవాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, స్థానిక నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ హాజరై పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అపారమని, ఆయన రచించిన రాజ్యాంగం భారత ప్రజాస్వామ్యానికి బలమైన పునాది అని కొనియాడారు. అనంతరం అంబేద్కర్ ఆడిటోరియంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, సామాజిక కార్య కర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు. సమావేశంలో



అంబేద్కర్ జీవితం, ఆయన ఆలోచనలు, సమాజంలో సమానత్వం కోసం చేసిన పోరాటం గురించి విస్తృతంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కేవలం జయంతి రోజుకే పరిమితం చేయకుండా ప్రతిరోజూ ఆచరణలో పెట్టాలని సూచించారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, విద్య, సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో స్థానిక ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## జయ దుర్గ ఆలయంలో గణబాబు ప్రత్యేక పూజలు



**మల్కాపురం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** విశాఖ పట్నం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు తన కుటుంబ సభ్యులతో కలిసి 61 వ వార్డులో గల జనతా కాలనీ, ఉన్న జయ దుర్గా ఆలయం లో నిర్వహించిన సహస్ర కలశ పూజ కార్యక్రమంలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవానికి ప్రాంతంలోని పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు విశేష సంఖ్యలో భక్తులు హాజరై, భక్తి భావంతో పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలా డుతూ ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. కార్యక్రమం అత్యంత ఘనంగా, వైభవంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా శాసన సభ్యులు గణబాబు రాష్ట్ర ప్రజలశ్రేయస్సు, ప్రాంత అభివృద్ధి, శాంతి సౌఖ్యాలు నెలకొనాలని అమ్మవారిని ప్రత్యేకంగా ప్రార్థించడం జరిగింది.

## విశ్వగురు హోదా అంబేద్కర్ చలవే



**విజయనగరం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** విజయ నగరం పట్టణం 50 వ డివిజన్ గాజులరేగ సంజీవయ్యనగర్లో ప్రజలు. యువజన సంఘాలు సంయుక్తంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నాయకులు భారత రాసభా కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగలి. పోతన్న గారు ముఖ్య అతిధిగా పాల్గొని అంబేద్కర్ కు ఘనంగా నివాళులర్పిం చారు . ఈ సందర్భంగా రొంగాలి పోతన్న మాట్లాడుతూ ఈ రోజున భారత్ విశ్వగురువుగా ఎదిగిందంటే దానికి కారణం అంబేద్కర్ రాసిన రాజ్యాంగమేనన్నారు. సామాజిక న్యాయం కొరవడిన కోట్లాది మంది ఎస్సీ,ఎస్టీలకు సామాజిక.ఆర్థిక రాజకీయ హక్కులు కల్పించిన మహనీయుడని పోతన్న కొనియాడారు. మహిళలహక్కుల కోసం పార్లమెంట్ లో హిందుకోడ్ బిల్లును ప్రవేశపెట్టిన గొప్ప మానవతా వాది అంబేద్కరన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మోక్షం కల్పించే పరిస్థితి రావడం కూడాఅంబేద్కర్ పుణ్యమే నన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానమే ఈ దేశానికి శరణ్య మన్నారు. ఈ కార్యక్రమంలో మాజీకార్పొరేటర్ పట్టా ఆదిలక్ష్మి..జి.సింహాచలం, గొండేలప్రసాద్, మహేంద్ర ,విజయ్. పి.కనకరాజు. డి.అప్పలస్వామి,అంబటి సంతోష్ సన్నిబాబు,జె శేఖర్. జె కిషోర్,ఎస్. శేఖర్, పలువురు యువకులు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంబేద్కర్ కటౌట్ కు పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులార్పించారు.

## అరడకోటలో అంబేద్కర్ జయంతి



**పెదబయలు , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం అరడకోట గ్రామపంచాయతీ ఆంజనేయ కాలనీ గ్రామంలో విగ్రహ దాత స్వర్గీయ కీర్తిశేషులు కొర్ర వైకుంఠ రావు కుమారుడు కొర్ర సింహాద్రి ఆధ్వర్యంలో ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిజరిగింది సందర్భంగా ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ఉద్యోగస్తులు హై స్కూల్ విద్యార్థులు మరియు ఎన్ జి ఓ ఎస్ మహిళా సోదరీమణులు, సోదరులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన్నతో, డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి ఘనంగా వైభవంగా జరపడం జరిగింది

## భారత రాజ్యాంగ నిర్మాత డా:బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా

# పూలమాల వేసి నివాలులు అర్పించిన సువ్వారి

**ఆమదాలవలస , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** భారత రాజ్యాంగ రూపశిల్పి బహుముఖ ప్రజ్ఞశాలి స్వతంత్ర సమరయోధులు, భారతరత్న డా॥ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు జయంతి సందర్భంగా ఆమదాలవలస పట్టణంలోని గల కార్యాలయం లో అంబేద్కర్ గారి చిత్ర పటానికి ఆమదాలవలస నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి లిసువ్వారి గాంధీలి గారు పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన దళిత వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత,స్వతంత్ర భారతదేశ మొట్టమొదటి న్యాయశాఖ మంత్రులు బాబా సాహెబ్ అంబేద్కర్ గారి సేవలు చిరస్మరణీయమని,భారతదేశ ఉనికి ఉన్నంతవరకు ఆయన రాసిన రాజ్యాంగం పరిడవిల్లుతుందని ఎవరు ఎన్ని చేసినా ఆయన ఆనాడు ముందుచూపుతో రాసిన రాజ్యాంగం నేడు ఈ దేశానికి శ్రీరామరక్ష అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోతురాజు సూర్యారావు



పేడాడ వైకుంఠరావు అన్నెపు సూరిబాబు పైడి విజయరమణ బొడ్డేపల్లి గోవిందరావు శ్రీనివాస్ సింహచలం గోపాలకృష్ణ వాసు బగాది నేతాజీ గురుగుబెల్లి రాజశేఖర్ సాయి సూర్యనారాయణ తేజ కిరణ్ తదితరులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇన్నేసుపేట గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యేకు వినతి

**ఇచ్ఛాపురం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురం మండలం లోని ఇన్నేసుపేట గ్రామప్రజలు తమ గ్రామ అభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. గ్రామస్థులే స్వచ్ఛందంగా సుమారు రూ.10లక్షలు సమీకరించి, గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ దుర్గమ్మతల్లి ఆలయం వరకు 10అడుగుల వెడల్పుతో, 365మీటర్ల పొడవు గల సిసి రహదారి నిర్మాణం పూర్తి చేశారు. అలాగే ఆలయానికి సింహద్వారం నిర్మాణం వంటి పనులు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ ఆలయాన్ని సమీప గ్రామాల భక్తులు తరచూ దర్శించుకుంటూ ఉంటారని గ్రామస్థులు వెల్లడించారు. అయితే వర్షాకాలంలో నీటి ప్రవాహం అధికంగా ఉండటంతో పరుపు దాటడం కష్టసాధ్యమవుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన ఘటన కూడా చోటుచేసుకున్నట్లు



తెలిపారు.

ఈ నేపథ్యంలో గ్రామ ప్రజల భద్రత దృష్ట్యా తక్షణమే వంతెన (బ్రిడ్జ్) మరియు పరుపు నిర్మాణం చేపట్టాలని, అలాగే కాళికమ్మ గుడి నుండి పరుపు వరకు రహదారి నిర్మాణానికి అవసరమైన అనుమతులు, నిధులు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రభుత్వం మంచి పేరు పొందడంతో పాటు, గ్రామ భవిష్యత్తుకు ఉపయోగపడే విధంగా ఉండాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎఎంసి డైరెక్టర్ దుంగు.భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ, కూర్మారావు, నీలాద్రి, గణపతి, శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం గుర్తించిన బహుముఖ ప్రజ్ఞాశాలి అంబేద్కర్

**- అనకాపల్లిలో పండుగ వాతావరణంలో అంబేద్కర్ జయంతి వేడుకలు**
**- ప్రముఖ సంఘ సేవకులు, పారిశ్రామికవేత్త, బిజెపి నాయకులు ముత్యాల**
**- ర్యాలీ, సంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు**



**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** ప్రపంచం గుర్తించిన బహుముఖ ప్రజ్ఞాశాలి బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ మాత్రమే అని రాష్ట్రంలో ప్రముఖ సంఘ సేవకులు, ఆధ్యాత్మికవేత్త, పారిశ్రామికవేత్త, బిజెపి నాయకుడు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎంవిఆర్) పేర్కొన్నారు. మంగళవారం అనకాపల్లి పట్టణం, పరిసర ప్రాంతాలలో అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు పండుగ వాతావరణంలో జరిగాయి. ముఖ్యంగా ముత్యాల వెంకటేశ్వరరావు పాల్గొనే జయంతి వేడుకలలో భారీ ఎత్తున మహిళలు యువత పాల్గొన్నారు. బిజెపి జిల్లా పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, బొడ్డేడ నాగేశ్వరరావును వెంటబెట్టుకొని ముత్యాల వెంకటేశ్వరరావు పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా ముత్యాల వెంకటేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యాలయం నుంచి ద్విచక్ర వాహన ర్యాలీ, బ్యాండ్ మేళం, ప్లే కార్డ్స్ పట్టుకొని, ఎం.వి.ఆర్ జిందాబాద్, ఎంవిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి పెద్దపెటున నినాదాలు చేసుకుంటూ జార్జి క్లబ్ మీదుగా నెహ్రూ చౌక్ కూడలికి చేరుకున్నారు. స్థానిక నెహ్రూ చౌక్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు, తోరణాలతో అలంకరించిన అంబేద్కర్ విగ్రహంకు ముత్యాల వెంకటేశ్వరరావు పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం భారీ కేక్ ను కట్ చేశారు. కేక్ బిస్కెట్లు స్వీట్లు ఈ సందర్భంగా విద్యార్థులకు, పాద చారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముత్యాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యానికి కీలకమైన రాజ్యాంగం రూపొందించి, నేటికీ భిన్నత్వంలో ఏకత్వంలా ప్రజలందరూ కలిసి ఉండేలా ముందు చూపుతో వ్యవహరించిన అంబేద్కర్ మహానీయుడని కొనియాడారు. సమాజంలో లింగ బేధం లేకుండా, జీవించే హక్కు, సమానత్వము, న్యాయము, కుల, మతాలకువ్యతిరేకంగానూ, విద్య, స్వేచ్ఛ మహిళా అభ్యున్నతి, దళిత అభ్యున్నతి కోసం అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి అని అన్నారు. తరచూ అంబేద్కర్ ఇచ్చే పిలుపు విద్య సాధించుకో, సంఘటితం అవ్వండి, పోరాడండి వంటి నినాదాలు దేశ ప్రజలను తీవ్ర ప్రభావానికి గురి చేయడమే కాక దేశాన్ని ఏకతాటిపై ఉంచాయన్నారు. పేదలకు, దళితులకు, ఆనగారక వర్గాలకు వంటి అర్హులకు రిజర్వేషన్లు కల్పించి రక్షణ కల్పన ఆయన చలవే అని ఆయన కితాబు ఇచ్చారు. బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు ద్వారపరెడ్డి పరమేశ్వరావు మాట్లాడుతూ అమెరికా, ఇంగ్లాండ్ వంటి దేశాలలో పేరెందున యూనివర్సిటీలలో చదివి పట్టాలు పొంది, డబ్బు సంపాదించాలని ఆలోచన చేయకుండా దేశానికి ఏదో చేయాలని తపనతో సేవలు చేయడంపై ఆయనను మించినవారు ప్రపంచంలో ఎవరూ లేరన్నారు. అనంతరం ఆర్టిసి కాంప్లెక్స్ సమీపం, పెదరెల్లి వీధి, పోలమాంబ అమ్మవారు ఆలయ సమీపంలో స్థానిక యువత మహిళలు నిర్వహించిన జయంతి వేడుకలలో ముఖ్య అతిథిగా ముత్యాల వెంకటేశ్వరరావు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. స్థానిక మహిళలు హారతి పల్లాలు పట్టుకొని ఆత్మీయ స్వాగతం పలకడం చూపరులను విశేషంగా ఆకర్షించింది. కార్యక్రమం అధ్యంతం ఎం.వి.ఆర్ జిందాబాద్, జై ఎం.వి.ఆర్ జై జై ఎం.వి.ఆర్ వంటి నినాదాలతో మార్మోగిపోయింది. ఈ కార్యక్రమంలో యం వి ఆర్ ట్రస్ట్ అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ గైపూరి రాజు, ఆళ్ల ప్రవీణ్ కుమార్, దూలం భూసిరాజు, కాండ్రేగుల శంకర్, కారు శాంత కుమార్, గాలి శ్రీను, కోరుకొండ వాసు, ఏపూరి వాసు, చవితిన నూకరాజు, పోలారావు, ఎం వి ఆర్ సైన్యం, భారీ ఎత్తున యువత, మహిళలు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగమే దేశ ప్రజలకు దిక్సూచి

**- ఘనంగా చెట్టు పల్లి గ్రామంలో జరిగిన 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు**



**నర్సీపట్నం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** రాష్ట్ర రెల్లిహక్కుల రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షులు ఎర్రంశెట్టి పాపారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమలో మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత ఆయన రచించిన హక్కులు చట్టాలు సంక్షేమం రిజర్వే షన్లు సక్రమంగా అమలు జరగాలన్నారు

ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఈఓ తలుపులు గిరిజన ఉద్యోగునా సంఘం అధ్యక్షులు ధనార్ధన్ మరియు గ్రామ కూటమి నాయకులు గజాల సూరిబాబు చక్రవర్తి రమణ సత్య ప్రసాద్ సంతోష్ సచివాలయం సిబ్బంది అంబేద్కర్ యూత్ హరి స్వామి పాల్గొన్నరు.

## వాడ్రా పల్లి సచివాలయంలో పోషణ పక్వాడ కార్యక్రమం

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్లవరహా నరసింహారావు



**మునగపాక , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** మునగపాక మండలం వాడ్రపల్లి గ్రామంలో సోమవారం గ్రామ సచివాలయం లో పోషణ పక్వాడ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 8 నుండి 23 వరకు అన్ని గ్రామాల్లోని పోషణ పక్వాడ కార్యక్రమాలు నిర్వహించతాయని సూపర్వైజర్ ఎస్ కే వీరాభి వివరించారు .రెండు సంవత్సరాలలోపు పిల్లలకు మెదడు అభివృద్ధి80% శాతంవేగంగా పెరుగుతుంది.పిల్లలకు బయట దొరికే ఆహార పదార్థాలు పెట్టకుండా ఇంటిలో తయారు చేసినటువంటి ఆహార పదార్థాలతో చిరు తిండ్లుఇంట్లో తయారుచేసి పిల్లలకు ఇవ్వాలి. పిల్లలతో సెల్ ఫోన్లు అలవాటు చేయించకుండా వారికి కథలు ఆటలకుసమయము కేటాయించాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జిల్లా తెలుగు రైతుప్రధాన కార్యదర్శి మల్లవరహానరసింహారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్ కె మీరాభి,అంగన్వాడీ కార్యకర్తలు నూకాలమ్మ ,ఎం పద్మబాలభవాని అలాగే హెల్త్ డిపార్ట్మెంట్ నుంచి ఎమ్మెల్సీ భవాని,స్వాతి ఆశాకార్యకర్తలు,సచివాలయం సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ వ్యూహకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతిలో పాల్గొన్న ప్రగడ



**అచ్యుతాపురం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** ఎలమంచిలి నియోజకవర్గంలో అచ్యుతాపురం మండలం దుప్పుతురు గ్రామంలో బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ ఉన్న ఆడవాళ్లకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. అంబేద్కర్ ఆశయాలను మరియు ఆలోచనలను నేటి తరం యువత ముందుకు తీసుకువెళ్లాలని, అంబేద్కర్ గారి ఆశయాలను తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ముందుకు తీసుకు వెళుతుందని, స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి ఆలోచనలు అన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి నుండి వచ్చినవేనని, వారి స్ఫూర్తితోనే నేటికీ తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ దేశంశెట్టి వెంకటరమణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూనిశెట్టి రమణ, మాజీ ఎంపీపీ వడిసిల శ్రీనివాసరావు, ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు, ప్రగడ రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు బద్ది తాతాజీ, దేశం శెట్టి ఎల్లయ్య నాయుడు, దేశం శెట్టి అప్పలనాయుడు, దేశం శెట్టి కాసుబాబు, జనసేన నాయకులు నగిరెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చుతాపురంలో ఘనంగా అంబేద్కర్ జయంతి



**అచ్యుతాపురం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి అచ్యుతాపురం మండలం హెడ్ క్వార్టర్ లో వైయస్సార్ సిపి ఎస్సి సెల్ మండల అధ్యక్షులు తట్టా రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిలూగా సిఐటియు మండల కన్వీనర్ అర్ రాము , సోము నాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు ముందు తీసుకెళ్లాలని కొని ఆడారు కాంగ్రెస్ ఎస్సీ సెల్ నాయకులు రాహుల్ వైస్ ఎంపీపీ అల్లంపెల్లి అప్పారావు వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ సెక్రెటరీ ఇరిగీల సంతోష్ మద్దిల దుర్గాప్రసాద్ కుమార్ వెల్లబెల్లి పోర్రాజు వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఊస నాగరాజు ఇరిగిలా మోహన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జన గణన 2027 సర్వే కొరకు ట్రైనింగ్



**పెదబయలు , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం మండల తాసిల్దార్ శ్రీనాథ్ రావు మాట్లాడుతూ గురుకుల పాఠశాల లో జనగణన సర్వే నిమిత్తం 13 నుండి 22 వరకు విడతలు గా సచివాలయం సిబ్బందికి ఎన్ మీరెటర్స్ ట్రైనింగ్ ఇస్తున్నామని తెలిపారు, ఎక్కువ జనాభా గల పంచాయితీలకు కార్యదర్శిలు కు సూపర్వైజర్ గా నియమించామని తెలిపారు. జనగణ న సర్వేలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఇంటింటికి ఈ జనగణన నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు సర్వేలో సహకరించి విజయవంతం చేయాలని మండల ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారి ఎల్.పూర్ణయ్య,రెవిన్యూ ఇన్స్పెక్టర్ వి. పూర్ణయ్య,ఎన్నిమీటర్ సూపర్వైజర్స్, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంతోనే అన్ని వర్గాలకు సమన్యాయం : ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్



**ఎచ్చెర్ల , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** దేశంలోని అన్ని మతాలు, తెగలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలకు సమన్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్ డైరెక్టర్ ప్రొఫెసర్ సంద్ర అమరేంద్ర కుమార్ అన్నారు. మంగళవారం క్యాంపస్‌లో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ.. న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయుల గుండెల్లో అంబేద్కర్ చెరగని ముద్ర వేశారన్నారు. అంటరానితనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు ఆయనేనని కొనియాడారు. 64 సబ్జెక్టుల్లో లోతైన జ్ఞానం, 8 భాషల్లో ప్రావీణ్యం సంపాదించిన అంబేద్కర్, ఆధునిక భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఏవో ముని రామకృష్ణ, డీన్ శివరామకృష్ణ తదితరులు ప్రసంగిస్తూ.. మహిళలకు ఆస్తి హక్కు, సమాన అవకాశాల కల్పనలో అంబేద్కర్ కృషిని వివరించారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ ఆఫీసర్ వాసు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.ముకుందరావు, క్యాంపస్ ఇన్చార్జి వి.సాగర్, ప్రోగ్రాం ఆఫీసర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పూరిల్లు దగ్ధం..రెండు లక్షల ఆస్తి నష్టం



**గొలుగొండ , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** గొలుగొండ మండలం ఏ ఎల్ పురం గ్రామంలో బోలేం వారి చెరువు తాతకు ఇల్లు ప్రమాదవ సాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా దగ్ధమైంది.పావాడ కృష్ణ పూరిల్లు దగ్ధం కావడం తో రెండు న్నర లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. వంట పాత్రలు,దుస్తులు తో పాటు ఇతర సామగ్రి అగ్నికి ఆహుతైంది.సర్వం కోల్పోయిన బాధితులు తీవ్రంగా రోదిస్తున్నారు .జరిగిన సంఘటన పై స్థానిక తహసీల్దార్ కు సమాచారం అందించారు .

## బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ : అదనపు ఎస్పీ పి. శ్రీనివాసరావు

**శ్రీకాకుళం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** శ్రీకాకుళం జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ పి. శ్రీనివాసరావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, భారత రాజ్యాంగాన్ని రూపొందించి దేశానికి మార్గదర్శకుడిగా నిలిచిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ డి. గోవిందరావు, అర్ఐలు కె. నర్సింగరావు, శంకర్ ప్రసాద్,ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రిడేషన్ సమస్యను వెంటనే పరిష్కరించాలి : మంత్రి అచ్చెంనాయుడు ఆదేశాలు

**శ్రీకాకుళం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రధాన అక్రిడేషన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు జిల్లా కలెక్టర్‌కు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం ఉదయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన జయంతోత్సవ కార్యక్రమంలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ప్రతినిధి బృందం మంత్రిని కలిసింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఇన్‌చార్జ్ ఎన్. ఈశ్వరరావు నేతృత్వంలో జిల్లా అక్రిడేషన్ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన మంత్రి, జిల్లా కలెక్టర్‌తో సంప్రదించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే రాష్ట్ర కమిషనర్‌తో మాట్లాడి సమస్యను సులభంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కన్వీనర్ ఎం.వి. మల్లేశ్వరరావు, యూజీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి బుడుమూరు శ్రీరాములు నాయుడు, యూనియన్ ప్రతినిధులు బాబ్జి, జీవీ నాగభూషణ్, కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.ఘనంగా అంబేద్కర్‌కు నివాళులు ఐ.ఎఫ్.డబ్ల్యూ. జె నాయకత్వంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్కు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం ఉదయం అంబేద్కర్ ఆడిటోరియంలో



ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎన్. ఈశ్వరరావు, రీజనల్ కన్వీనర్ ఎం.వి. మల్లేశ్వరరావు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు, భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్రను కొనియాడారు. సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధి బృందం పెద్ద సంఖ్యలో పాల్గొంది.

## ఘనంగా 135 వ డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

**పరవాడ , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వాడచీపురిపల్లి పంచాయతీ లో భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత డా. బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఎస్.సి కాలనీ లో వాడచీపురుపల్లి ఎంపీటీసీ గెడ్డం పుష్ప చంద్రరావు , కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరైన వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి, మాడుగుల నియోజకవర్గ పరిశీలికులు పైల శ్రీనివాసరావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు మాత్రమే కాకుండా, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహాత్ముడని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి ఆదర్శప్రాయమని అన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు అందరికీ అందేలా కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అనంతరం జయంతి సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు పైల శ్రీనివాసరావు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో గ్రామ



యువత ఉత్సాహంగా పాల్గొనడం హర్షణీయమని ఆయన అభినందించారు.

గ్రామ స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు యువతలో ఐక్యత, క్రీడా స్ఫూర్తి పెంపొందించడానికి దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండల వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వర రావు, బూస అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల నాయకులు,యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 135వ డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు



**పరవాడ , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తానం గ్రామంలో ఎస్సీ కాలనీ నందు భారత రాజ్యాంగ నిర్మాత, డా. బి.ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా పైల జగన్నాధ రావు (మాజీ ఎంపీపీ, మాజీ ఆర్ ఈ సి ఎస్ చైర్మన్) తానం సర్పంచ్ కన్నూరు వెంకటరమణ సారధ్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాం గాన్ని అందించిన మహనీయుడు మాత్రమే కాకుండా, సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహాత్ముడని కొనియాడారు. సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల పరిరక్షణ కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి ఆదర్శప్రాయమని అన్నారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు అందరికీ అందేలా కృషి చేస్తామని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఏఎల్ పురంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**గొలుగొండ , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** గొలుగొండ మండలం ఏజెన్సీ లక్ష్మీపురం గ్రామంలో బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మెయిన్ రోడ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలు వురు వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ అణగారిన వర్గాల కోసం చేసిన సేవలు కొనియాడారు. దళితుల అభ్యున్నతికి ఆయన తన జీవితాన్ని అర్పించారని రాజ్యాంగం పట్ల అంద రూ విధేయతతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి రిటైర్డ్ ఉద్యోగులు రే.ములసత్యనారాయణ, గజ్జలపు సత్య నారా యణ,తోపాటుఉద్యోగులు రేములనాగేశ్వరావు,లోచల దర్వేజు,జాన్ మాస్టారు, కాళ్ళ చినరాజు, లింగి అప్పారావు తోపాటు పలువురు ఉద్యోగులు,యువకులు ,మహిళలు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాల్లో అగ్నిమాపక సిబ్బంది సేవలు వెలకట్టలేనివి : ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి




**శృంగవరపుకోట , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** అగ్ని ప్రమాదాలు జరిగేటప్పుడువిధి నిర్వహణలో ప్రాణాలకు తెగించి ప్రజల ఆస్తి, ప్రాణాలను కాపాడే అగ్నిమాపక సిబ్బంది సేవలు అమూల్యమైనవని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి కొనియాడారు. మంగళవారం ఎస్.కోట మండల కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రంలో నిర్వహించిన 'అగ్నిమాపక వారోత్సవాల' కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అగ్ని ప్రమాదాల నివారణ కోసం విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుకోకుండా జరిగే అగ్ని ప్రమాదాల వలన ప్రజలు అహర్నిశలు కష్టపడి సంపాదించుకున్న ఆస్తిపాస్తులు ఒక క్షణంలో కాలిపోయి బూడిదైపోతే ఆ బాధ ఎలా ఉంటుందో తాను ఊహించగలరని అదే విధంగా అగ్ని ప్రమాదాల్లో ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగితే ఆ కుటుంబానికి కలిగిన లోటును ఎవరు తీర్చలేనిర ని, కనుకఅగ్నిమాపక శాఖ సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తతో సిద్ధంగా ఉండాలని ఆమె పేర్కొన్నారు. మన రాష్ట్ర అగ్నిమాపక సిబ్బంది ప్రమాద సమయాల్లో తక్షణమే స్పందిస్తూ ఎందరో ప్రాణాలను కాపాడుతున్నారని వారి ధైర్యసాహసాలను అభినందించారు. ప్రజల్లో అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కల్పించేందుకు ఇలాంటి వారోత్సవాలు ఎంతగానో దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. అగ్నిమాపక కేంద్రానికి కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా

## నివాళులర్పించిన పెట్ల ఉమా శంకర గణేశ్..పార్టీ నాయకులు



**నర్సీపట్నం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** పెద బొడ్డేపల్లి రోడ్డు వైస్సార్ ట్యాంక్ బండ్ వద్ద విగ్రహానికి పూలమాల వేసి నివాళుర్పించిన మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర గణేష్ పట్టణ అధ్యక్షులు ఏకా శివ ప్రసాద్, మాజీ మునిసిపల్ చైర్మన్ సుబ్బలక్ష్మి వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ రాష్ట్ర వైసిపి కార్యదర్శి మాకిరెడ్డి బుల్లిదొర,రాష్ట్ర వైసిపి యువజన కార్యదర్శి చింతకాయల వరుణ్ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి సుధీర్,రాష్ట్ర మేధావుల విభాగం కార్యదర్శి వికాస్ సతీష్,నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షుడు కిల్లాడ శ్రీను,మునిసిపల్ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు కిరణ్,మునిసిపల్ విభాగం అధ్యక్షుడు దాడి బుజ్జి,ఆర్టీఐ విభాగం అధ్యక్షుడు మళ్ల గణేష్ కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం,జిల్లా కమిటీ సభ్యులు గంటా లలితా,కో –ఆప్షన్ సభ్యులు షేక్ రోజా,వార్డ్ ఇంచార్జ్ సుర్ల అప్పల నాయుడు వార్డ్ ఇంచార్జ్ బేతిరెడ్డి విజయకుమార్,వార్డ్ ఇంచార్జ్ చీటీల రాము,వార్డ్ ఇంచార్జ్ కణితి అన్నపూర్ణ వాసు,కొణతాల వరలక్ష్మి ,లోకవరపు శారద,శ్రీను, సత్తిబాబు మరియు పార్టీ నాయుకులు పాల్గొన్నారు.

### నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద బొడ్డేపల్లి ప్రాంతంలో

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**నర్సీపట్నం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దేశానికి ఆయన అందించిన సామాజిక న్యాయం, సమానత్వం వంటి మహత్తర ఆశయాలను నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మీసాల సుబ్బన్న, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బొంతు రమణ, జిల్లా కాంగ్రెస్ ఆదివాసీ అధ్యక్షులు వసుపరి ఆనంద్,అధికారి చిన్నారావు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.





ఈ సందర్భంగా మీసాల సుబ్బన్న మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దేశానికిచేసిన సేవలు అమూల్యమైనవని, ఆయన చూపిన సామాజిక న్యాయం ప్రతి ఒక్కరికీ మార్గ దర్శకమని,సమసమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు.

### కురుపాం నియోజకవర్గం, పలు మండలాల్లో

## డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**జియ్యమ్మవలస , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలు మంగళవారం కురుపాం నియోజక వర్గం లో పలు మండలాలలో వాడ వాడలా ఘనంగా జరిగాయి.



**కురుపాం మండలంలో.....**

కురుపాం మండల కేంద్రంలో టిడిపి పార్టీ కన్వీనర్ కె. కొండయ్య, అద్వర్యం లో జరిగాయి. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ మరియు మండల కూటమి నాయకులు అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ గారి సిద్ధాంతం ప్రకారంగా సమాజంలో స్వేచ్ఛ, సమానత్వం మరియు సోదరభావం తో ముందుకు నడిచి సమ సమాజం కోసం కృషి చెయ్యాలి అని వీరేష్ గారు పేర్కొన్నారు.

**బి.జే.పి...ఆధ్వర్యంలో..**

బిజెపి నాయకులు బోటు అనిల్ కుమార్, సీనియర్ నాయకులు నడుకూరు దూళికేశ్వరరావు ఆధ్వర్యంలో కురుపాం మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి.

**జియ్యమ్మవలస మండలంలో.**

వైఎస్సార్ పార్టీ..ఆధ్వరంలొ.. ..మాజీ డిప్యూటీ సి.ఎం పుష్ప శ్రీవాణి ,వైఎస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు ఆధ్వర్యంలో జరిగాయి. భారత దేశ రాజ్యాంగ నిర్మాత, సమాజంలోని అసమానతలు తొలగిపోవడానికి ఎనలేని కృషి చేసిన గొప్ప దార్శనికులు, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా..దేశానికి ఆ మహానీయుడందించిన సేవలను స్మరించుకుంటూ.. ఘన నివాళులు...అర్పించారు.

**కొమరాడ మండలం లో...**

కొమరాడ మండలం చంద్రంపేట గ్రామంలో నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్, వృద్ధ మిత్ర కోఆర్డినేటర్ కొమ్మిరి కృష్ణమూర్తి 40 మంది పేద వృద్ధులు మరియు మహిళలకు చీరలు, పంచెలు మరియు తువ్వాలు పంపిణీ చేసారు.డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామ పెద్దలు కొమిరి కృష్ణమూర్తి కి సన్మానం చేశారు. ఇలా కురుపాం నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఘనంగా జరిగాయి..





### ప్రజల్లో అగ్నిప్రమాదాల నివారణపై

## అవగాహన కల్పించాలి : జిల్లా కలెక్టర్

**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 :** పార్వతీపురం మన్యం జిల్లాలో అగ్నిమాపక సేవా వారోత్సవాలు (ఏప్రిల్ 14 నుండి 20 వరకు) ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి పార్వతీపురం అగ్నిమాపక కేంద్రాన్ని సందర్శించి, వారోత్సవలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా, విధి నిర్వహణలో అగ్ని ప్రమాదాల నుండి ప్రజల ప్రాణాలను రక్షించే క్రమంలో ప్రాణత్యాగం చేసిన అగ్నిమాపక సిబ్బందికి ముందుగా కలెక్టర్ నివాళులర్పించారు. వారి త్యాగాలు వెలకట్టలేనివని ఈ సందర్భంగా కొనియాడారు. ప్రజల్లో అగ్నిప్రమాదాల నివారణపై చైతన్యం పెంచేందుకు రూపొందించిన పోస్టర్లు, కరపత్రాలు



మరియు బ్యానర్లను అయన విడుదల చేశారు. ప్రతి ఒక్కరూ అగ్ని భద్రతపై అవగాహన కలిగి ఉండాలని, తద్వారా ఆస్తి , ప్రాణ నష్టాన్ని నివారించవచ్చున్నారు.సందర్భంగా కలెక్టర్ అగ్నిమాపక శాఖ అధికారులకు పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, బహిరంగ ప్రదేశాల్లో నిరంతరం అగ్ని భద్రతపై ప్రదర్శనలు నిర్వహించాలని, అగ్నిమాపక వాహనాలు మరియు రక్షణ పరికరాలను ఎల్లప్పుడూ అత్యంత సమర్థవంతమైన స్థితిలో ఉంచాలన్నారు. నిర్మాణంలో ఉన్న నూతన అగ్నిమాపక కేంద్రం ఆవరణలో మొక్కలు నాటించి పర్యావరణహితంగా తీర్చిదిద్దాలన్నారు. గృహాలు, వాణిజ్య సముదాయాలు మరియు పరిశ్రమల్లో అగ్ని నివారణ చర్యలను కచ్చితంగా పాటించాలని కలెక్టర్ గారు కోరారు. అగ్ని భద్రత విషయంలో జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, ప్రజలు కూడా ఈ విషయంలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి సింహాచలం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన ఉపాధి హామీ కార్మికులకు నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలి

### సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి డిమాండ్



**మునగపాక, , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** మునగపాక మండలం చూచుకొండ గ్రామంలో శాంతినగర్ కాలనీకి చెందిన బీర రాము కుటుంబానికి ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం ఉపాధి హామీ పనులకు వెళ్లిన రాము ఏనుగు కొండ సమీపంలో తోటి కార్మికులతో పనులు చేస్తుండగా ఆయన ఒక్కసారిగా గొప్ప కూలి మృతి చెందాడు. ప్రభుత్వం వెంటనే రాము కుటుంబానికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని గని శెట్టి కోరారు. పని ప్రదేశంలో టెంట్లు ,మెడికల్ కిట్లు, మజ్జిగ, మంచినీరు సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం ఇప్పటికైనా చర్యలు చేపట్టాలని ఎండల తీవ్రత దృశ్య పని సమయాలను మార్పులు చేయాలని గని శెట్టి డిమాండ్ చేశారు. సోమవారం మునపాకలో వారు మాట్లాడారు. గని శెట్టి తోపాటు సిఐటియు మండల కన్వీనర్ ఎస్ బ్రహ్మాజీ పాల్గొన్నారు

## వైసిపి నాయకుడు చింతకాయల సన్యాసిపాత్రుడు భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ఇద్దరు టిడిపి నేతలపై నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

### - అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే గణేష్



**నర్సీపట్నం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** తమ సొంత భూమిలో పనిచేసుకుంటూ ఉంటే పోలీసులు అడ్డగించడమే కాకుండా అట్రాసిటీ కేసులు పెట్టడం దారుణం... అంబేద్కర్ జయంతి రోజునే సిఐ రేవతమ్మ అట్రాసిటీ కేసును దుర్వినియోగం చేశారు...రూరల్ సీఐ రేవతమ్మ స్పీకర్ అయ్యన్నపాత్రుడు పట్ల స్వామి భక్తి ప్రదర్శిస్తున్నారు...మా నాయకుడి భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించిన ఇద్దరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి... లేకుంటే రేవతమ్మ చర్యలకు వ్యతిరేకంగా నియోజకవర్గస్థాయిలో లేకుంటే జిల్లా స్థాయిలో ఉద్యమిస్తాం...

## పార్వతీపురంలో అంబేద్కర్‌కు ఘన నివాళి



**పార్వతీపురం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి కే. మన్మధరావు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్వతీపురం రైల్వే స్టేషన్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమా లలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్వీఎస్ కుమార్, ఇవి నాయుడు, సింహాద్రి దుర్గారావు, రవి కుమార్, ఏ వై ఎఫ్ నాయకులు సింహాద్రి కిరణ్ కుమార్, గోపి నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆర్ దుర్గాప్రసాద్ గిరిజన సమైక్య నాయకులు సీతారాం పాల్గొని అంబేద్కర్ ఆశయాలను కొనియాడారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును పంపిణీ : ఎమ్మెల్యే బోనెల



**పార్వతీపురం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కును మంగళవారం టిడిపి పార్టీ కార్యాలయంలో పార్వతీ పురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర చేతుల మీదుగా పంపిణీ చేశారు. తమ ప్రభుత్వం పేద లకు అండగా ఉంటుం దని అయన తెలిపారు. ముందుగా ఈ క్రింది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.

**లబ్ధిదారులు వివరాలు**

పార్వతీపురం మండలం బందలుప్పి గ్రామానికి చెందిన గణపతి కి 38,727 రూ,, చెక్కు , పార్వతీపురం పట్టణం ఐదవ వార్డు చెందిన గెంబలి మాధురికి 51,310రూ,, చెక్కు ,సీతానగరం మండలం రంగంపేట గ్రామానికి చెందిన కొమ్మిరెడ్డి సింహాచలంకి 58,210 రూ,, చెక్కు, బలిజిపేట గ్రామానికి చెందిన యాకల ధన్యిక ( పూర్ణ) కుటుంబ సభ్యులకు 40,084రూ,, చెక్కు, బలిజిపేట గ్రామానికి చెందిన కొయ్య సింహాచలంకి 56,310 రూ, చెక్కు , సీతానగరం మండలం లచ్చయ్యపేట గ్రామానికి చెందిన గోపాలరాజుకి 10,262 రూ,, చెక్కు , పార్వతీపురం మండలం లో ఎం.ఆర్.నగరం గ్రామానికి చెందిన తాన్న సత్యనారాయణకి 37,292 రూ,, చెక్కు , బందలుప్పి గ్రామానికి చెందిన బోను గౌరీశ్వరికి 30,028 రూ,, చెక్కు , సీతానగరం మండలం దయానిధిపురం గ్రామానికి చెందిన దాలి రమణ కీ 32,100 రూ,, చెక్కు, పార్వతీపురం మండలం ములగ గ్రామానికి చెందిన బొంగు శ్రీనివాసరావుకి 41,084రూ,, చెక్కు , పార్వతీపురం మండలం అడ్డాపుశీల గ్రామానికి చెందిన డొల్లు గోపాల్ రావుకి 73,901రూ,, చెక్కు , పార్వతీపురం పట్టణం లో 19వార్డ్ కి చెందిన మంచిపల్లి ధనలక్ష్మికి కుటుంబ సభ్యులకు 3,01,112 రూ,, చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యే విజయచంద్ర మాట్లాడుతూ పేదలకు ఆరోగ్య సమస్యలు ఎదురైతే వైద్యం చేయించుకోలేని పరిస్థితి ఉన్న వాళ్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు బాధితులకు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందజేస్తు న్నారని ఎమ్మెల్యే విజయచంద్ర అన్నారు..అలాగే అయన లబ్ధిదారులు మాట్లాడారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడు తూ తాము అడిగిన వెంటనే ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అంద జేశారని, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోలే మని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఎమ్మెల్యే విజయ చంద్ర కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# బడుగుల ఆశాజ్యోతి అంబేద్కర్ : ఎమ్మెల్యే కూన రవికుమార్



**ఆమదాలవలన / శ్రీకాకుళం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ కొనియాడారు. మంగళవారం ఆమదాలవలస పట్టణంలోని బస్ స్టేషన్ వద్ద నిర్వహించిన అంబేద్కర్ 135వ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛను కల్పించే అద్భుతమైన రాజ్యాంగాన్ని అంబేద్క ర్ అందించారని పేర్కొన్నారు. “చదువుకో, సంఘటి తమవ్వ, పోరాడు” అనే ఆయన సందేశం ప్రతి తరానికి మార్గదర్శకమని అన్నారు.కూటమి ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి, సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు. యువత ఆయన ఆలోచనలను ఆదర్శం గా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శక్తివంతమైన రాజ్యాంగాన్ని అందించిన మేధావి అంబేద్కర్

## గాంధీ మందిరంలో 135వ జయంతి వేడుకలు

**శ్రీకాకుళం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** భారతదేశానికి శక్తివంతమైన రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి అందించిన దార్శినికుడు, ప్రపంచ మేధావి భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ అని వక్తలు పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలోని గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్తల స్మృతి వనంలో అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. అంబేద్కర్ విగ్రహదాత రిటైర్డ్ తహశీల్దార్ పందిరి అప్పారావు కుటుంబంతో పాటు ప్రముఖ వైద్యులు డాక్టర్ అరవింద్, జెమ్స్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామారావు, మెడికల్ డిపార్ట్‌మెంట్ హెడ్ డాక్టర్ రేవతి, లయన్స్ క్లబ్ సెంట్రల్ అధ్యక్షురాలు డాక్టర్ పైడి సింధూర అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తిని చిత్తశుద్ధితో నేటి ప్రభుత్వాలు కొనసాగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. బాబాసాహెబ్ ఏ ఒక్క జాతికి కులానికి మతానికి ప్రతినిధి కారని, యావత్ భారతదేశం గర్వించే మేధావి అని కీర్తించారు. గాంధీ మందిరం కమిటీ ప్రతినిధులు జామి భీమశంకర్, బరాటం లక్ష్మణరావు, ప్రొఫెసర్ విష్ణుమూర్తి, చౌదరి రాదాకృష్ణ, మహిబుల్లాఖాన్ తదితరులు మాట్లాడుతూ సమాజంలో అణిచి వేతకు గురవుతున్న వారి గొంతుకగా అంబేద్కర్ నిలిచారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ పాత్ర గణనీయమైనదని చెప్పారు. ఈ కార్యక్రమంలో గాంధీ మందిర ప్రతినిధులు మెట్ట అనంతంభట్లు, నక్క శంకరరావు, జి.నాగేశ్వరరావు, పద్మావతి, టెక్కం రాంగోపాల్, కె.జ్యోతి, పందిరి భారతి, పందిరి జీవన్, సువ్వారి రాజారావు, శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.





## రాజ్యాంగంతో అందరికి సమానత్వంను కల్పించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ : ఎస్పీ.ఎ.ఆర్.దామోదర్



**విజయనగరం టౌన్ , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** భారత రత్న డా. బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని స్థానిక బాలాజీ జంక్షన్ వద్ద ఏప్రిల్ 14న ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ముఖ్య అతిథిగా హాజరై, డా. బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ.....బడుగు, బలహీన వర్గాలకు ఆరాధ్య దైవం, దేశం లోని అన్ని వర్గాలకు ఆదర్శమూర్తి, ఉన్నత వర్గాల నుండి వివక్ష ఎదుర్కొంటూ, ఎన్ని ఇబ్బందులు వచ్చినా లక్ష్య సాధనలో వెనుకంజ వేయకుండా, ఉన్నత చదువులు చదివి, భారత దేశానికి రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహనీయుడు డా. బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అటువంటి మహనీయుని జయంతిని నిర్వహించుకోవడం దేశ పౌరులుగా మనందరి బాధ్యతన్నారు. అన్ని వర్గాలకు సమానత్వం ఉండాలని, సమాన వేతనాలు ఉండాలని అందరికీ రాజ్యాంగం ద్వారా హక్కులను కల్పించారన్నారు. మహిళలకు ఎక్కడ సమున్నత స్థానం ఉంటే అక్కడ అభివృద్ధి ఉంటుందని భావించి, రాజ్యాంగంలో మహిళలకు సముచిత స్థానంను కల్పించిన విజ్ఞాన వేత్తన్నారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలుతో దేశంలో కుల, మత, లింగ విభేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు, సమాన వేతనాలు, సమానత్వంను కల్పించిన మహనీయుడు డా. బిఆర్ అంబేద్కర్ అని, అతను చూపిన మార్గంలో తామంతా పునరంకితులమై, సమాజానికి, దేశానికి అవసరమైన సేవలందించేందుకు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటామని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జిల్లా ఇంచార్జి కలెక్టర్ సేథు మాధవన్, విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్పర్సన్ పాలవలస యశస్వి, ఎస్బీ సిఐ లీలరావు, సిసిఎస్ సిఐ బి.వెంకటేశ్వరరావు, 1వ పట్టణ సిఐ ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ట్రాఫిక్ సిఐ సూరి నాయుడు, పలువురు ఎస్ఐలు, సిబ్బంది పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# పట్టణ ప్రాంతాలలో కూటమి బలంగా ఉందా..?

- గ్రామీణ ప్రాంతాల కంటే..పట్టణ ప్రాంతాలలో కూటమి బలం ఉందా..?
- పంచాయితీల్లో ఇదే పరిస్థితి..
- స్థానిక సమరానికి ఇదే సమయమా..?
- కూటమి వర్గాలలో ఇదే చర్చ...
- ఏ ఎన్నికలు వచ్చినా వైసీపీ సిద్ధమా..?






**మల్కాపురం ( కే ఉదయ్ కుమార్ , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** ఆంధ్రప్రదేశ్ లో నగర పాలక సంస్థలు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణపై కూటమి సర్కార్ మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో కంటే నగర, పట్టణ ప్రాంతాల్లో కూటమి బలంగా ఉన్నట్టు పాలక వర్గాల నమ్మకం. ఇది నిజమే, బలంగానే ఉంది. అందుకే మొదటగా పట్టణ ప్రాంతాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి తమ పట్టు నిరూపించుకుంటే, ఆ తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో సులువుగా దక్కించుకోవచ్చనే వ్యూహంతో కూటమి నేతలు యోచిస్తున్నట్లు సమాచారం. గత సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఆ తర్వాత ఎన్నికలేవీ జరగలేదు. స్థానిక సంస్థల పదవీ కాలం ముగిసింది. ఇంకా కొన్నింటికి ఈ సంవత్సరం నవంబర్ మాసంలో ముగియనున్నాయి. ఈ నేపథ్యం లో అన్నింటికి కలుపుకుని ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచి స్తోంది. ఈ నేపథ్యంలో మొదటగా నగర పాలక సంస్థల, పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో ఎన్నికల నిర్వహణపై కూటమి అందుకే మొదటగా పట్టణ ప్రాంతాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వ హించి తమ పట్టు నిరూపించుకుంటే, ఆ తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో సులువుగా దక్కించుకోవచ్చనే వ్యూహంతో కూటమి నేతలున్నారు. ఈ నేపథ్యంలో నగర పాలక, పురపాలక సంఘాల్లోనూ, నగర పంచాయతీ ల్లోనూ డివిజన్లు, వార్డుల పునర్విభజన ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేస్తోంది. వచ్చే నెలాఖరుకు వాటిని పూర్తి చేసి, ఆ తర్వాత ఎన్నికలకు వెళ్లాలనే ఆలోచన ఉన్నట్టు తెలుస్తోంది. ఆగస్టు లేదా సెప్టెంబర్ నెలల్లో ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం సమాలోచిస్తుంది. అయితే అధికారంలో ఉన్న పార్టీలకు స్థానిక సంస్థల ఎన్నికలు సంబరాన్ని కలిగిస్తాయి. మరింత ఊపును కూడా అందుకుంటాయి. ఇప్పుడు సమస్యల్లా వైసీపీదే. ప్రస్తుతం ప్రతిపక్షంలో వుంది. మరీ ముఖ్యంగా గత సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని మూటకట్టుకుంది. ఇప్పుడా పార్టీలో బలమైన ద్వితీయ శ్రేణి నాయకత్వం ఏ మేరకు ఉందనేది ఒక స్పష్టత లేదు. కూటమి అధికారంలోకి వచ్చాక, కేసులు, ఇతర వేధింపుల వరుస దెబ్బలతోహా కనిపించకుండా కేవలం రాజకీయమనుగడ కోసమే కనిపిస్తున్నారు అన్నది నగ్నసత్యం.. ప్రస్తుతం కొంతమంది వైసీపీ అగ్రశ్రేణి నాయకులు అంతంత మాత్రం గానే మనుగడలో ఉన్నప్పటికీ ఎన్నికల్లో తలపడేందుకు ప్రధాన సమస్య ఆర్థికంగా నిలద? నిలదొక్కుకునే విధంగా బరిలోకి దిగాలని, ఒక ఉద్దేశం అయితే, మరోపక్క వైసీపీ అధికారంలో ఉన్నప్పుడే జేబులు ఖాళీ చేసుకున్నామని వాపోతున్న నాయకులు లేకపోలేదు. అప్పట్లో తమ ప్రభుత్వ హయాంలో కొంతమంది నాయకులు కొన్ని కాంట్రాక్టు పనులు చేశారు. వాటి బిల్లులు ఇప్పటి వరకు ఇవ్వకపోవడం ఆర్థికంగా వీరిని దెబ్బతీసినట్లే అవుతుంది. దీంతో ఆర్థికంగా వైసీపీ నేతలు తమ పాలనలోనే తీవ్రంగా నష్టపోయిన పరిస్థితి ఉన్నదని చెప్పవచ్చు, దాని నుంచి ఇప్పటికీ కోలుకో పోవడం ఆలోచించదగ్గ విషయం. చాలా మంది ద్వితీయ శ్రేణి నాయకులు కేవలం బిల్లుల కోసమేహా కూటమి వైపు వెళ్లారు అన్నది అందరికీ తెలిసిన విషయమే. ఇప్పుడు స్థానిక సంస్థల్లో బలమైన కూటమినిహా ఎదుర్కోవడం అంత సులువేమీ కాదు. ఇంకా కూటమి ప్రభుత్వం రెండున్నరేళ్ల పాటు అధికారంలో వుంటుంది. అలాంటప్పుడు కూటమి నేతలతో నేరుగా తలపడేందుకు వైసీపీ నేతలు సాహసించకపోవచ్చు. మరోవైపు నామినేషన్లు కు సిద్ధమవుతారా అన్న నమ్మకం కూడా లేదు. గతంలో వైసీపీ అనుసరిస్తున్న విధానాల్నే తాము ఫాలో అవుతున్నామని చెప్పే పరిస్థితి. కూటమి అధికారంలోకి వచ్చాక, ఉప ఎన్నికల్లో ఏం జరిగిందో చూశాం. పోలీసులు ఎవరికి వత్తాసు పలికారో బహిరంగ రహస్యమే. ఈ నేపథ్యంలో వీటిని తట్టుకుని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు వైసీపీ సిద్ధంగా ఉందా.....? అన్న ప్రశ్నలు అనేకం ఉత్పన్నమవుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలను కూటమి ప్రభుత్వం తప్పకుండా ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుంది. అలా తీసుకునే విధంగా పావులు కదుపుతున్నట్లు సమాచారం.తెలంగాణ లేదా ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా స్వేచ్ఛాయుత వాతావరణంలో స్థానిక ఎన్నికలు నిర్వహించే పరిస్థితి వుండదు. ఒకవేళ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒకటి రెండు చోట్ల వైసీపీ గెలిచినా, దాని ప్రభావం తీవ్రంగా వుంటుందని కూటమికి భయం. అందుకే వైసీపీ అనే అనేది నామమాత్ర ఫలితాల్ని కూడా సాధించలేకపోయిందని నిరూపిం చడానికే కూటమి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుంది. అధికారాన్ని అడ్డం పెట్టుకుని తనకు కావాల్సినట్టు ఫలితాలను కూటమి ప్రభుత్వం రాబట్టుకుంటుంది. ఇవన్నీ ఆలోచించి, కూటమి ప్రభుత్వాన్ని ఎదుర్కోడానికి తమ పార్టీని నిలదొక్కుకునే విధంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎలా ప్రథమ, తృతీయ శ్రేణి నాయకులను ఎలా సన్నద్ధం చేస్తారో వేచి చూడాలి.

## భారత రాజ్యాంగాన్ని బలహీన పరిచే పాలకుల చర్యలను ఐక్యంగా ఎదిరించాలి : సిపిఐ

**విజయనగరం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** డా. బి.ఆర్. అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడని తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన జీవితాంతం పోరాడారని, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం వంటి విలువలతో భారత రాజ్యాంగాన్ని నిర్మిం చారని సిపిఐ విజయనగరం నియోజకవర్గ కార్యదర్శి బుగత అశోక్, పేర్కొన్నారు. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్, పేద బడుగు బలహీన అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయుడు డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మంగళవారం ఉదయం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) విజయనగరం నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక లంకాపట్నం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం



వద్ద ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ ఆయన మాట్లాడుతూ..దేశంలో ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించడంలో అంబేద్కర్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అయితే నేడు దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ మరియు రాష్ట్ర కూటమి ప్రభుత్వాలు రాజ్యాంగంలోని ప్రాథమిక విలువలను దెబ్బతీసే విధంగా మార్పులు చేయడానికి ప్రయత్నిస్తున్నాయని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. అంబెద్కర్ జయంతులు, వర్ధంతులు సందర్బంగా ఆయన విగ్రహాల వద్ద పూలదండలు వేసి దండాలు పెట్టడం లాంటి దొంగరాజకీయాలలు మానుకోవాలన్నారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాజ్యాంగంలో మార్పులు చేయకుండా పటిష్టంగా అమలు జరిపించాలన్నారు. రాజ్యాంగాన్ని బలహీనపరిచే చర్యలను ప్రజలు ఐక్యంగా ఎదిరించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ పరిరక్షణను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. విజయనగరం నియోజకవర్గ కార్యదర్శి బుగత అశోక్, కార్యవర్గ సభ్యులు ఎస్. రంగరాజు, ఏఐటీయూసీ నాయకులు పొడుగు రామకృష్ణలు సిపిఐ మరియు ప్రజా సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి విప్లవ జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పడమర బలిజ వీధి శాఖ కార్యదర్శి కార్యదర్శి పొందూరు అప్పలరాజు, మార్క్స నగర్ శాఖ సహాయ కార్యదర్శి బూర వాసు, శాంతినగర్ శాఖ నాయకులు ఎమ్. సూరిడమ్మ పార్టీ కార్యకర్తలు మరియు ప్రజా సంఘాల కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంభేద్కర్

**చోడవరం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** అణగారిన వర్గాలకు రాజ్యాంగంలో సముచిత స్థానం కల్పించిన మహనీయుడు దాదా సాహెబ్ అంభేద్కర్ అని చోడవరం శాసనసభ్యులు కెఎస్.ఎన్.ఎస్.రాజు కొనియాడారు . మంగళవారం ఆంధ్రాబ్యాంక్ దరి అంభేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కార్యాలయంలో చిత్రపటం వద్ద జ్యోతి వెలిగించి అంజలి ఘటించారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంభేద్కర్ చూపిన మార్గం నేటికీ సమాజానికి దిశా నిర్దేశం చేస్తుందన్నారు . కార్యక్రమంలో దళిత నాయకులు, అంభేద్కర్ సామాజిక సేవా సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .మండలంలోని పలు గ్రామాల్లో అంభేద్కర్ జయంతి ఘనంగా జరిపారు . గోవాడ గ్రామంలో జరిగిన గ్రామసభలో అంభేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు . చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం మాధవీ రామప్పారావు మాజీ చైర్మన్ ఏడువాక వెంకట సత్యారావు, చిన్నం నాయుడు తదితరులు పాల్గొన్నారు .

# ఘోషాలో పౌష్టికాహారం పంపిణీ



**విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 :** ప్రపంచ దేశాలు సైతం భారత దేశ రాజ్యాంగం చూసి స్ఫూర్తి పొందిన మహోన్నత రాజ్యాంగం రాసిన డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ 135 వ జయంతి ని పురస్కరించుకొని మాతృభూమి సేవా సంఘం కార్యదర్శి ఇప్పలవలస గోపాలరావు ఆధ్వర్యంలో జిల్లా పౌరవేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి జిల్లా ఘోష ఆసుపత్రిలో గర్భిణీలకు, బాలింత లకు పౌస్టిక ఆహారం అందచేశారు ఈ సందర్బంగా భీశెట్టి మాట్లాడుతూ మహోన్నత వ్యక్తి బడుగు బలహీన వర్గాల కి అండగా ఉండి వారి జీవిత స్వరూపాన్ని మార్చిన అంబేద్కర్ జయంతి సందర్బంగా మాతృభూమి సేవా సంఘం, బంగారమ్మ చార్టిబులు ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌష్టిక ఆహారం పంపిణీ చెయ్యడం ఆనందంగా ఉందని గర్భిణీలు, బాలింతలు ఎక్కువ శాతం గిరిజనులు, సామాన్యుల కుటుంబాల మహిళలు ఉన్నారని, డాక్టర్లు సిబ్బంది బాగా చూసుకుంటున్నారని అందరూ చెపుతున్నారని, ప్రభుత్వం జిల్లా అధికారులు ఘోషా లో మరిన్ని మౌలిక సదుపాయాలు పెంచాల్సిన అవసరం ఉందని భీశెట్టి అన్నారు.ఈ కార్యక్రమం లో ఇప్పలవలస గోపాలరావు, బి వెంకటరమణ రవ్వ వెంకటేష్, కిషోర్,ఎన్.వి. ఎన్. బ్లడ్ బ్యాంకు అధినేత తాడేపల్లి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు

# పలుచోట్ల అంబేద్కర్ జయంతి వేడుకలు



**కోటవురట్ల , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** కోటవురట్ల మండలంలో పలుచోట్ల అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.కోటవురట్ల శివారు రాట్నాలపాలెంలో అంబేద్కర్ యువజన సేవా సంఘం, బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణ రాజు, టీడీపీ నాయకుడు జానకి శ్రీను పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. నిరుపేదలకు బట్టలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దళిత యువకులు కోటవురట్ల నుంచి లింగాపురం జంక్షన్ తంగేడు జల్లూరు ఎండపల్లి తదితర గ్రామాల మీదగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ ఆశయాలను సాధిస్తాం అంటూ నినాదాలు చేశారు. అంబేద్కర్ స్ఫూర్తితో యువత ముందుకు నడవాలని పలువురు దళిత నాయకులు పిలుపునిచ్చారు. దళితుల హక్కులు పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలన్నారు.కైలాసపట్నం, జల్లూరు, కే వెంకటాపురం, కొడవటిపూడి తదితర ప్రాంతాల్లో జయంతి వేడుకలను నిర్వహించారు

# క్రీడాలలో రానించు :ఎమ్మెల్యే విజయ్ చంద్ర


**పార్వతీపురం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో సత్తా చాటి అంతర్జాతీయ పోటీలకు ఎంపికైన పార్వతీపురం మండలం, బాలగొడబ గ్రామానికి చెందిన గోవింద్ అనే క్రీడాకారుడికి ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ఆర్థిక సాయం అందించారు. ఢిల్లీలో జరిగిన 400 మీటర్ల పరుగు పందెంలో విజయకేతనం ఎగురవేసిన గోవింద్, నేపాల్ లో జరిగే అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలో మంగళవారం గోవింద్, ఎమ్మెల్యే విజయ్ చంద్రను కలిసి తన క్రీడా ప్రతిభను తెలియజేశారు. గోవింద్ టాలెంట్ ను ప్రశంసించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆయనకు ఆర్థిక సాయం అందించి ప్రోత్సహించారు

# అంబేద్కర్ ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ ముందుండాలి : బొడ్డేడ ప్రసాద్



**మునగపాక , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** మహోన్నత ఆశయాలతో, సమానత్వమే ఊపిరిగా నవ భారత నిర్మాణానికి పునాదులు వేసిన లిడాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ 135వ జయంతి వేడుకల్లో భాగంగా అనకాపల్లి జిల్లాలో ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారుబి... ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూడాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా వైఎస్సార్సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన పోరాటం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు.అంబేద్కర్ చూపిన సమానత్వం,సామాజిక న్యాయం,విద్య అనే మార్గంలో నడవడం ద్వారానే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమని తెలిపారు.యువత అంబేద్కర్ గారి ఆలోచనలను ఆచరణలో పెట్టి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా లిబొడ్డేడ ప్రసాద్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.. .ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయడం ప్రతి నాయకుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మునగపాక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు, స్థానిక జడ్పిటిసి సభ్యులు పెంటకోట స్వామి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు సూరిశెట్టి రాము, గ్రామ సర్పంచి దిమ్మల అప్పారావు, దిమ్మల నూకరాజు కోనపల్లి రామ్మోహన్రావు, దిమ్మల శివ, మారిశెట్టి అప్పా రావు, కరణం గణేష్, పలువురు నేత్ర పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**గాజువాక , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** పెద్దగంట్యాడ ఫైర్ స్టేషన్ జంక్షన్ లో బాబు జగ్జీవన్ రావ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యులు మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి విచ్చేసి విగ్రహానికి పూలమాలవేసి అనంతరం పేదలకు చీరల పంపిణీ చేసి అంబేద్కర్కి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మధ్యప్రదేశ్లో జన్మించి ఎన్నో కష్టాలు ఒడిదుడుకులను అధిగమించి కష్టపడి విద్య విద్యాభ్యాసం చేసి అలాగే వివిధ రాష్ట్రాల్లో వివిధ దేశాల్లో విద్యా వ్యాసం చేసి విద్య కే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి కష్టపడి రాజ్యాంగాన్ని రచించడానికి ఎంతోమంది పెద్దలు నిపుణులు సలహాలు సూచనలు తీసుకుని రాజ్యాంగాన్ని నిర్మించడానికి అక్షరాల రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు ఆయన కృషిచేసి రాజ్యాంగాన్ని రచించారు అది పార్లమెంట్లో పొందు పరచడానికి అప్పట్లో బాబు జగజీవన్ ఎంపీగా వీళ్ళిద్దరూ కలిసి దీని రాజ్యాంగాన్ని పార్లమెంట్లో అమలుపరిచి వివిధ రాష్ట్రాల్లో వివిధ దేశాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల కొరకు కృషిచేసి రిజర్వేషన్ల ఇప్పటికీ కొనసాగు తున్నాయి ఏ దేశం అయినా సరే ఇవే కొనసాగాలని చెప్పి అప్పట్లో బాబు జగజీవన్ రావు ఎంపీగా మరియు బిఆర్ అంబేద్కర్ కలిసి ఇద్దరూ కలిసి బలుగు బలహీన వర్గాల వారికి రెండు కళ్ళు లాంటి వారిని తిప్పల నాగిరెడ్డి , తిప్పల గురుమూర్తి రెడ్డి మాట్లాడడం జరిగింది మనం వీళు చనిపోయిన సరే మనం వీళ్ళ వర్ధంతులు జయంతులు భావితరాలకి గుర్తుండేలాగా కృషి చేయాలని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సభాధ్యక్షులు గంట్యాడ గురుమూర్తి, మార్డు పూడి వరదేశి,తిప్పల అప్పలస్వామి, గంట్యాడ గోవింద రాజు, గంట్యాడ పైడ్రాజు, ములకల పల్లి పెంటారావు,గోందేశి మహేశ్వర్ రెడ్డి, పల్ల చిన్న తల్లి,గోందేశి శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ రాజారావు, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్, అందిబోయిన లక్ష్మి, కాకినాడ పెంటరావు, కాకినాడ సింహాచలం, కాకినాడ పెంటరావు, మార్డుపూడి రాము, గొరుసు సత్యం రెడ్డి, టేకేటి శ్రీనివాస్, గంట్యాడ పైడికొండ, పిట్టా రెడ్డి, పెద్దిపూడి దుర్గారావు, కురందాసు వంశి యాదవ్, పల్ల పెంటరావు, వాసు అప్పలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# మూలపేటలో దినంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**మునగపాక , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** మునగపాక మండలం మూలపేట పంచాయితీ లో,సెక్రటరీ మొల్లేటి గంగాధర ,అధ్యక్షతన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి, సందర్భంగా గ్రామ సభలో, పంచాయతీ స్పెషల్ అధికారి, ఈ ఓ ఆర్ డి సోమరాజు ని సన్మానం, కూటమి నాయకులు, ఆడారి ఆనంద సన్యాసి నాయుడు ,( ఆవకాలవ చైర్మన్ )ఆడారి ఆనంద సన్యాసి నాయుడు జీకే బ్రదర్స్, ఆడారి జనార్ధన్ రావు (మండల టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు




)కాండ్రేగుల గాంధీ (జనసేన నాయకులు) బీసెట్టి గంగప్పల నాయుడు (ఎక్స్ సర్పంచ)కాండ్రేగుల నాగేంద్ర ,ఆడారి శంకర్రావు,( టిడిపి సీనియర్ నాయకులు) బీసెట్టి నాగేశ్వరరావు, (గ్రామ శాఖ అధ్యక్షుడు) కొలుసు వెంకట అప్పారావు( సెక్రటరీ), ఆడారి చిరంజీవి గ్రామ ప్రజలు సచివాలయం సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## అలుపెరుగని పోరాట యోధుడు అంబేద్కర్

### బహుజన తేజ ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 :** అంబేద్కర్ అలుపెరుగని పోరాటంతో అణగారిన వర్గాలకు, మహిళలకు హక్కులు కల్పించిన ధీశాలి అని బహుజన తేజ ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం అన్నారు. ప్రతి పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వం అందాలనే ఆశయం కోసం పని చేశారని సంఘ అధ్యక్షులు సున్నపు రామకృష్ణ పేర్కొన్నారు. విజయనగరం పట్టణంలోని వి.టి.అగ్రహారం బి.సి. కాలనీలో అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. బహుజన తేజ ఎస్సీ ఎస్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు కెనరా బ్యాంక్ విశ్రాంత ప్రభంధకుడు పి.ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ మన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.

ముఖ్య అతిథి ప్రభాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ బాల్యం నుండి ఎన్నో కష్టాలను, వివక్షను అనుభవించినప్పటికీ, పట్టుదలతో ఉన్నత చదువులు చదివి భారత రాజ్యాంగ రచనలో ప్రధాన పాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి నూతనపాటి చంద్రశేఖర్, ఎస్.రామకృష్ణ, ఉపాధ్యక్షులు బొత్స అప్పల గురువులు, జనరల్ సెక్రటరీ విట్టల్ భానుకుమార్, జాయింట్ సెక్రటరీ భాషా, గణపతిరావు ఇతర కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోలుగుంటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**రోలుగుంట , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా రోలుగుంట మండలంలోని ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దేశానికి ఆయన అందించిన సామాజిక న్యాయం, సమానత్వం వంటి గొప్ప ఆశయాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రోలుగుంట ఎస్సై రామకృష్ణారావు, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మీసాల సుబ్బన్న, జిల్లా కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ బొంతు రమణ, జిల్లా కాంగ్రెస్ ఆదివాసీ అధ్యక్షులు వసుపరి ఆనంద్, అధికారి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీసాల సుబ్బన్న మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు అమూల్యమని, ఆయన చూపిన సామాజిక న్యాయం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు. సమ సమాజ నిర్మాణం కోసం అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# సమాజానికి దిక్సూచి డా.అంబేద్కర్

## రిజిస్ట్రార్ ఇన్చార్జ్ ప్రొ. జితేంద్ర మోహన్ మిశ్రా



**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 :** డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితం, దూరదృష్టి మరియు భారత రాజ్యాంగ రచనలో చేసిన అమూల్య సేవలను వివరించారు. సామాజిక న్యాయం, సమానత్వం మరియు మానవ గౌరవం కోసం ఆయన చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ, ఆయన ఆలోచనలు నేటి సమాజంలో ఎంతో ప్రాముఖ్యమైనవని పేర్కొని, విద్యార్థులు ఆయన బోధించిన విద్య, సాధికారత మరియు రాజ్యాంగ విలువలను ఆచరించాలని సీటీయూ రిజిస్ట్రార్ ఇన్చార్జ్ ప్రొ. జితేంద్ర మోహన్ మిశ్రా కోరారు. సీటీయూలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో ముందుగా డా. బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు సమర్పించారు. యూనివర్సిటీ ఐక్యూఎసి డైరెక్టర్ మరియు డీన్, స్టూడెంట్స్ వెల్ఫేర్ డా. బొంతు కోటయ్య సమన్వయం చేసిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు: డా. కె. సురేష్ బాబు, డా.ఎం.నాగేశ్, డా. కిషోర్ పడాల, డా. ఎం. ప్రసాద్, డా. దివ్య కె., డా. ప్రామా చటర్జీ మరియు డా. డి. నారాయణ, గెస్ట్ ఫ్యాకల్టీ, రీసెర్చ్ స్కాలర్లు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఐటీడిఏలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు : ఐటీడీఏ పి. ఓ




**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పార్వతీపురం ఐటీడిఏ ఇంచార్జ్ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అధికారులను కోరారు. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు స్థానిక గిరిమిత్ర హాలులో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ ప్రాజెక్ట్ అధికారి ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ: అంబేద్కర్ తన జీవితంలో ఎదురైన అనేక అవమానాలను, వివక్షను చూసి కుంగిపోలేదని, పట్టుదలతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించారని కొనియాడారు. సమాజంలో మరెవరూ వివక్షకు గురికాకుండా ఉండేందుకు రాజ్యాంగంలో పటిష్టమైన నిబంధనలను పొందుపరిచారని ఆయన గుర్తుచేశారు. నేటి తరం ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని నమ్మాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ఏపీఓ పి.మురళీధర్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎ.విజయశాంతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.మణి రాజ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# "అడవుల నుంచి ఆత్మీయ ఆలింగనం

- నాలుగు దశాబ్దాల తర్వాత స్వగ్రామం బాతుపురంలో మావోయిస్టు అగ్రనేత అడుగు!"
- "రూ.20 లక్షల రివార్డు ఉన్న 'సురేష్' సరెండర్... ఏఓబీలో మావోయిస్టు బలహీనతకు సంకేతమా?"
- "గెరిల్లా యుద్ధ వ్యూహకర్త నుంచి సాధారణ జీవితం వైపు..నారాయణరావు జీవితంలో భారీ మలుపు!"



**పలాస , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** వజ్రపుకొత్తూరు మండలం బాతుపురం గ్రామంలో అరుదైన భావోద్వేగ దృశ్యాలు కనిపించాయి. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు అడవుల్లో గెరిల్లా జీవితం గడిపిన మావోయిస్టు అగ్రనేత చెల్లూరి నారాయణరావు అలియాస్ సురేష్... ఇటీవల ఆంధ్రప్రదేశ్ పోలీసుల ఎదుట లొంగిపోయిన అనంతరం తొలిసారిగా తన స్వగ్రామానికి చేరుకోవడం... గ్రామంలో ప్రత్యేక వాతావరణాన్ని సృష్టించింది. గ్రామంలో అడుగుపెట్టిన నారాయణరావుకు బంధువులు, పాత మిత్రులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ... కన్నీళ్లు పెట్టుకున్న ఆయన..గ్రామస్తులతో ఆత్మీయంగా మమేకమవడం అక్కడున్న వారిని కదిలించింది.

**అడవుల్లో నుంచి అగ్రనేతగా ఎదిగిన ప్రయాణం:**

బాతుపురం గ్రామానికి చెందిన నారాయణరావు...1980ల చివర్లో మావోయిస్టు ఉద్యమంలోకి అడుగుపెట్టి...క్రమంగా అగ్రనేత స్థాయికి ఎదిగారు. ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతమైన ఏఓబీలో కీలక పాత్ర పోషిస్తూ... స్టేట్ కమిటీ సభ్యుడిగా, మావోయిస్టు మిలటరీ విభాగంలో వ్యూహకర్తగా పనిచేశారు.దాదాపు మూడు దశాబ్దాల పాటు అడవుల్లో గెరిల్లా యుద్ధ పద్ధతులతో దళాలను నడిపిస్తూ... బలమైన కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌తో మావోయిస్టు కార్యకలాపాలను సమన్వయం చేసిన నేతగా గుర్తింపు పొందారు.

**ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించుకున్న నేత:**

రూ.20 లక్షల రివార్డు ఉన్న ఈ అగ్రనేత... ఎన్నో సార్లు భద్రతా దళాల ఎన్‌కౌంటర్ల నుంచి తప్పించుకున్నట్లు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. అయితే ఇటీవల భద్రతా బలగాలు చేపట్టిన వరుస ఆపరేషన్లు...ప్రత్యేకంగా 2025లో జరిగిన భారీ దాడులు..ఏఓబీ ప్రాంతంలో మావోయిస్టు దళాలకు తీవ్ర దెబ్బతీశాయి.

**ఏఓబీలో మారుతున్న సమీకరణాలు:**


భద్రతా దళాల కఠిన చర్యల తో...మావోయిస్టు దళాలు రక్షణాత్మక ధోరణిలోకి వెళ్లినట్లు సమాచారం. ఈ మారుతున్న పరిస్థితుల్లో... నారాయణరావు తన దళ సభ్యులతో కలిసి లొంగిపోవడం...ఏఓబీలో మావోయిస్టు బలహీనతకు స్పష్టమైన సంకేతంగా విశ్లేషకులు భావిస్తున్నారు.

**కొత్త జీవితం వైపు అడుగులు:...**

ఇప్పుడు కుటుంబంతో కలిసి సాధారణ జీవితం గడపాలని నారాయణరావు నిర్ణయించుకున్నట్లు సమాచారం. నాలుగు దశాబ్దాల గెరిల్లా జీవితానికి ముగింపు పలుకుతూ... సామాన్యుడిగా కొత్త అధ్యాయం ప్రారంభించడానికి సిద్ధమవుతున్నారు. "గన్ వదిలి గృహం చేరిన గెరిల్లా నేత... అడవుల నుంచి వచ్చిన ఈ అడుగు, ఏఓబీ భవిష్యత్తుపై కొత్త ప్రశ్నలు లేవనెత్తుతోంది!"సోమవారం స్వగ్రామం బాతుపురంలో గ్రామస్తులు కుటుంబ సభ్యులతో సందడి నెలకొంది.

# కులం దోలై..నకిలీ ఎస్టీ సర్టిఫికెట్లతో చలామణి

- మంగళపాత్రో దగా బాగోతం గిరిజనులకు మోసం
- జాతీయ ఎస్ టి కమిషనర్ కు ఫిర్యాదు
- సమగ్ర ధర్యాప్తుకు ఆదివాసీ సంఘ నాయకులు అర్జీ అందజేత
- లక్ష్మి కటాక్షంతో అధికారులు ఎస్ టి ధ్రువీకరణ పత్రం జారీ ఎఐఎఈఎఫ్ సవర జగన్నాయకులు






**పలాస , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** మందస మండలం కొంకడాపుట్టి పంచాయతీ పరిధిలో నకిలీ ఎస్ టి సర్టిఫికెట్ల వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. స్థానికులు చెబుతున్న వివరాల ప్రకారం... మంగళ పాత్రో అనే వ్యక్తి మరోసారి నకిలీ సర్టిఫికెట్ తయారీలో పాల్పడినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గిరిజన జాబితాలో అనర్హులను చేర్చొద్దని పలుమార్లు విజ్ఞప్తులు, నిరసనలు ధర్నా లు చేసినప్పటికీ ప్రభుత్వం నుంచి ఫలితం లేకపోవడంపై స్థానిక గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మంగళపాత్రో దోలై కులస్తులు అయినప్పటికీ రాజకీయ పలుకబడితో ఎస్ టి సర్టిఫికెట్ పొందేదుకు అధికారులకు లక్ష్మికటాక్షంతో అధికారులకి ఏరావేసి నకలి ఎస్ టి సర్టిఫికెట్ ను పొందినట్లు గిరిజనులలో చర్చ జరుగుతుంది. ఈ వ్యవహారంలో కొందరు గిరిజన సంఘ నాయకులు ప్రమేయం ఉందన్న ఆరోపణలు మరింత చర్చనీయాంశంగా మారాయి. ఇంత జరుగుతున్నా అధికార యంత్రాంగం ఎందుకు మౌనం పాటిస్తోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గిరిజన హక్కులకు భంగం కలిగించే ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్ టి కమిషనర్ కు ఆర్ డి ఓ కు ఫిర్యాదు చేస్తున్నట్లు ఎఐఎఈఎఫ్ వైస్ ప్రెసిడెంట్ సవర జగన్నాయకులు మీడియాకు తెలిపారు.నకిలీ ఎస్ టి ధ్రువీకరణ పత్రం పొందిన మంగళపాత్రో పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ ఒక వ్యక్తి కుల ధ్రువీకరణ పత్రం పొందాలంటే తండ్రి వారసత్వంగా కుల ధ్రువీకరణ పత్రం పొందుతారు.

మంగళపాత్రో రాజకీయ పలుకబడితో అధికారులకి లక్ష్మి కటాక్షన్ని చేరావేసి ప్రసన్నం చేసుకొని ఎస్ టి కుల ధ్రువీకరణ పత్రం పొందరన్నారు. మంగళపాత్రో దోలువ (దోలై)అక్రమ మార్గంలో గిరిజన ఎస్ టి సర్టిఫికెట్ లను నకిలీ ఎస్ టి గిరిజన సర్టిఫికెట్ లను జరిచేసుకున్నారని ఆయన మీడియాతో మాట్లాడారు. మంగళపాత్రో పై సమగ్ర ధర్యాప్తు చేసి నకలి ఎస్ టి సర్టిఫికెట్ ను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. న్యాయం చేయలేకపోతే ఆదివాసీ సంఘాలు గిరిజనులు పోరుబాటు తప్పదని హెచ్చరించారు. దింతో పాటు పలాస ఎఐఎ ఈ ఎఫ్ ప్రెసిడెంట్ పి ఈశ్వరరావు, ఆదివాసీ సంఘాల జెఎసి అధ్యక్షులు సవర రాంబాబు,సవర చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గాజువాక తెదేపా కార్యాలయంలో బీఆర్ అంబేద్కర్ జయంతోత్సవం



**గాజువాక , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** రాజ్యాంగాన్ని రచించి మనుషుల్లో మహనీయుడిగా నిలిచిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని గాజువాక తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాసరావు అన్నారు.పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నేడు దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందంటే ఆనాడు అంబేద్కర్ వేసిన పునాదే కారణమన్నారు.గత వైకాపా పాలనలో అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు.అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నారని,మోదీ సుపరిపాలనలో రాష్ట్రం ప్రగతి దిశగా పయనిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు నిరంతరం రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్నారని,యువనేత,ఐటీ మంత్రి నారా లోకేష్ ఆలోచనా విధానాలతో రాష్ట్రానికి పెట్టుబడులు వెతుక్కుంటూ వస్తున్నాయని చెప్పారు.గాజువాక సమగ్రాభివృద్ధికి ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చేస్తున్న కృషి వెలకట్టలేనిదన్నారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు,గంధం శ్రీనివాసరావు చెరుకూరినాగేశ్వరరావు. ములకలపల్లి పెంటయ్య బ్యూటిఫికేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు,బైపిల్లి గాంధీ,గోమాడ వాసు, తమరి శివ ప్రసాద్, నియోజవర్గ సిసిఎల్ అధ్యక్షులు వంగలపూడి అప్పలరాజు పోతినవెంకటేశ్వరరావు,దొడ్డి సత్యారావు, దాట్ల శ్రీనివాస్ రాజు . ఐ టీడీపీ జిల్లా ఇన్చార్జ్ కొత్తపల్లి ఉషారాణి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు కుటుంబ సభ్యులు నాయకులు పాల్గొన్నారు

## బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగం నిర్మాత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి



**గూడెం / సీలేరు , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత, మహానేత, సమానత్వానికి ప్రతీక అయిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడినవి. ఈ సందర్భంగా అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంబేద్కర్ సమాజంలోని పీడిత వర్గాల అభ్యున్నతికి, సమాన హక్కుల సాధనకు జీవితాంతం కృషి చేసిన మహోన్నత నాయకుడు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా పలువురు నాయకులు, గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ గారు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొర్ర బలరాం, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి నాగమణి , జనసేన పార్టీ పంచాయతీ అధ్యక్షులు గడుతూరి పరిమేశ్వరరావు , జనసేన రింతాడా కార్యదర్శి గబులంగి గణేష్ , సాగిన బ్రహ్మాజీ , పీసా సభ్యులు లకే రామచంద్ర , జనసేన నాయకులు నరసింగరావు , టీడీపీ నాయకులు ముక్కాలి మహేష్ , ముక్కాలి రమేష్ , కళ్యాణి మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్ గారికి ఘన నివాళులు అర్పించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న వారందరూ అంబేద్కర్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని, సమాజంలో సమానత్వం, న్యాయం, సోదరభావం నెలకొల్పేందుకు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# అత్యున్నత రాజ్యాంగం అంబేద్కర్ ఘనతే

## రాష్ట్ర ఎంఎసఎంఈ శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 :** :పపంచంలోనే అత్యున్నత రాజ్యాంగాన్ని రూపొందించిన ఘనత బాబాసాహెబ్ అంబేద్కర్‌కే దక్కుతుందని, రాష్ట్ర ఎంఎసఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారతా సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ కొనియాడారు. జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం జరిగిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై, పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ ప్రసంగిస్తూ, అంబేద్కర్ కారణంగానే ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన దేశంగా మన భారతదేశం రూపొందిందని పేర్కొన్నారు. పౌరులకు పూర్తిస్థాయిలో హక్కులు కల్పించడంలో మన దేశం అగ్రగామిగా ఉందని, తాను అనేక దేశాల్లో విద్యాభ్యాసం చేసినప్పటికీ, మన దేశంలో ఉన్నంత స్వేచ్ఛ మరెక్కడా చూడలేదని ఆయన చెప్పారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పౌరుల మధ్య ఎటువంటి వివక్ష లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించేలా ఆర్టికల్ 16 నుండి 19 వరకు స్పష్టమైన విధివిధానాలను రూపొందించిందని, ఇది నేటికీ ప్రభుత్వ పాలన, న్యాయవ్యవస్థ మరియు చట్టసభల్లో పటిష్టంగా అమలు అవుతోందని వివరించారు. ముఖ్యంగా ఆర్టికల్ 16 ద్వారా ప్రభుత్వ ఉద్యోగాల్లో అందరికీ సమాన అవకాశాలు లభిస్తున్నాయని, తరతరాలుగా చదువుకు దూరమైన వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం రిజర్వేషన్లు కల్పించి అంబేద్కర్ గారు చేసిన కృషి అనన్యసామాన్యమని ఆయన గుర్తుచేశారు. పౌరులందరూ ఉన్నత స్థానాల్లో ఉండాలన్నది అంబేద్కర్ గారి ఆశయమని చెప్పారు.




తాను పడిన కష్టాలను దేశంలోని భావితరాలు అనుభవించకూడదన్న గొప్ప లక్ష్యంతో, సమ సమాజ స్థాపనకు కృషి చేశారని, అణగారిన వర్గాలకు రిజర్వేషన్లను కల్పించారని చెప్పారు. అంబేద్కర్ ఆశయాలను సాధించాలన్న లక్ష్యంతోనే తెలుగుదేశం పార్టీని ఎన్‌టిఆర్ స్థాపించారని అన్నారు. పి4 కార్యక్రమం ద్వారా పేదరిక నిర్మూలనకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని మంత్రి శ్రీనివాస్ చెప్పారు. జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ సేతు మాధవన్ మాట్లాడుతూ, అందరం బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలని, అందుబాటులో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ చిన్నప్పటి నుండి ఎన్నో కష్టాలను, అవమానాలను ఎదుర్కొన్నప్పటికీ, కష్టపడి చదువుకోవడం ద్వారా ప్రపంచం గర్వించేవిధంగా అత్యున్నత స్థాయికి ఎదిగారని అన్నారు. రాజ్యాంగ రచనా సమయంలో ఆయన వందలాది దేశాలను సందర్శించి, అధ్యయనం చేసి మన భారతదేశానికి అత్యుత్తమ రాజ్యాంగాన్ని రూపొందించారని చెప్పారు. మనది భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశమని, ఎన్నో కులాలు, మతాలు ఉన్న మన సమాజానికి ఎలాంటి హక్కులు, విధులు కావాలో ఆయన 2-3 ఏళ్ల పాటు తీవ్రంగా శ్రమించి రాజ్యాంగంలో పొందుపరిచారని చెప్పారు. సుమారు 75 ఏళ్ల క్రితమే ఆయన భవిష్యత్తును ఆలోచించి, రాజ్యాంగాన్ని రచించడం ఆయన దార్శనికతకు నిదర్శనమని పేర్కొన్నారు. మన రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికీ సమానంగా జీవించే అవకాశం కల్పించడమే లక్ష్యంగా మన ప్రభుత్వం నేటికీ అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.




కార్యక్రమంలో డిఆరఓ సిహెచ్ సత్తిబాబు, ఎస్‌సి కార్పొరేషన్ ఇడి వెంకటేశ్వర్రావు, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ కన్వీనర్ మాణిక్యమ్మ పాల్గొనగా, సాంఘిక సంక్షేమశాఖ డిడి ఎం.అన్నపూర్ణ, డివిఎంసి సభ్యులు పి.చిట్టిబాబు, సున్నపు రామస్వామి మాట్లాడారు. వీరితోపాటు వివిధ సంఘాల నాయకులు గంటాన అప్పారావు, వై.సూర్యచంద్రరావు, మజ్జి అప్పారావు, కొయ్యాన శ్రీవాణి, బి.శంకర్రావు తదితర నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

### ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా మహిళలకు ఆర్థిక చేయూత

అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా పలువురు మహిళా లబ్దిదారులకు ఉపకరణాలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతులమీదుగా కలెక్టరేట్‌లో పంపిణీ చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను జిల్లాలో 108 మంది ఎస్.సి. మహిళా లబ్ధిదారులకు రూ.155.00 లక్షల విలువ గల యూనిట్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఇందులో ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా ఒక్కొక్క లబ్ధిదారునికి రూ.50,000/-ల చొప్పున మొత్తం రూ.54.00 లక్షల సబ్సిడీని కేటాయించారు. మిగిలిన మొత్తంలో డి.ఆర్.డి.ఎ (వెలుగు) ద్వారా ఉన్నతి రుణం కింద రూ.91.40 లక్షలు, లబ్ధిదారుని వాటాగా రూ.9.60 లక్షలు మంజూరు చేశారు. అదేవిధంగా జిల్లాలో మరో 26 మంది మహిళా లబ్ధిదారులకు రూ.30.50 లక్షల విలువైన యూనిట్లను అందజేశారు. దీనికోసం ఎస్.సి. కార్పొరేషన్ నుండి రూ.13.00 లక్షల సబ్సిడీని, డి.ఆర్.డి.ఎ ద్వారా రూ.14.45 లక్షల ఉన్నతి రుణాన్ని మరియు లబ్ధిదారుల వాటాగా రూ.3.05 లక్షలను సమకూర్చారు.

# మారుమూల పల్లెల్లో ఘనంగా అంబేద్కర్ జయంతి

**పెదబయలు , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** మారుమూల ప్రాంతమైన గోమంగి సచివాలయంలో అంబేద్కర్ 135వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ: ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మారుమూల ప్రాంతాలలో ఒక పండగ వాతావరణం లో నిర్వహించడం చాలా శుభ పరిమాణం అని అంబేద్కర్ ఆశయాలు ఆయన స్ఫూర్తి మనం ముందుకు తీసుకువెళ్లటమే ఆయనకు ఘనమైన నివాళులు అని వారన్నారు. ఆదివాసులకు భారత రాజ్యాంగం కల్పించినటువంటి చట్టాలు హక్కులు, మరియు భారత రాజ్యాంగంలో కూడా కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉంటుందని, ఆదివాసి చట్టాల అమలుకై మనమందరం కృషి చేయాలని, వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెదబయలు జడ్పిటిసి సభ్యులు కూడ బొంజుబాబు, గోమంగి మండల సాధన సమితిఅధ్యక్షులుచల్లంగి ఉమామహేశ్వరరావు, చింతపల్లి జిసిసి మేనేజర్ చల్లంగి సుగునాదం, మాజీ సర్పంచ్ కొర్ర సత్తిబాబు, గుల్లేలి సర్పంచ్ జమ్మనాయుడు, గోమంగి డాక్టర్ సిహెచ్ చైతన్య,



గోమంగి మండల సమితి ఉపాధ్యక్షులు కూడ రాధాకృష్ణ, గోమంగి ఉపసర్పంచ్ కె.మత్స్యకొండ బాబు, టిడిపి గోమంగి పంచాయతీ అధ్యక్షులు గంపరాయి ధనంజయ్, గిరిజన సంఘం జిల్లా నాయకులు జంపరంగి సునీల్ , జనసేన పార్టీ పెదబయలు మండల నాయకులు కె.కృష్ణ బాబు, వైసీపీ సీనియర్ కొమ్మ బాలరాజ్, చల్లంగి కొండలరావు అంబేద్కర్ రిస్టు, బోండా విజయ్ వైసిపి నాయకులు, టిడిపి గోమంగి ఉపాధ్యక్షులు గల్లెలు బాలరాజ్ , మెగరాజ్, సి అనిల్ కుమార్, కె.సూరిబాబు, జే నారాయణ, బి రాజారావు, కె.నరేష్, జి. కొండబాబు, కె.కొండబాబు, డి.ప్రసాద్, కె.ప్రసాద్, కె.లాలి బాబు, కె.మహేష్ బాబు, కె. సురేష్ కుమార్, సిహెచ్.రవికుమార్, కె.శివ బాబు, జి.రాజేంద్రప్రసాద్, జి.వెంకట్, కె.మురళి, తదితరులు

# వివక్ష లేని సమాజమే అంబేద్కర్ లక్ష్యం

( రాజ్యాంగ నిర్మాతకు చిన్న శ్రీను నివాళి )

**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 :** భారత పౌరుని స్వేచ్ఛాయుత జీవనానికి, దేశ ప్రజాస్వామ్య మనుగడకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే పునాది అని విజయనగరం జిల్లా జెడ్పీ ఛైర్పర్సన్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, భీమిలి ఇంచార్జ్ మజ్జి శ్రీనివాసరావు(చిన్న శ్రీను) అన్నారు. వివక్ష లేని సమ సమాజ నిర్మాణం జరగాలంటే, అభివృద్ధి ఒక్కప్రాంతంలోనే కేంద్రీకృతం కాకూడదని పేర్కొన్నారు. ప్రభుత్వాలు అన్ని ప్రాంతాలను సరిసమానంగా అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం సుడిగాలి పర్యటన చేసిన చిన్నశ్రీను విజయనగరం, చీపురుపల్లి, భీమిలి నియోజకవర్గాల్లో నిర్వహించిన వివిధ వేడుకల్లో పాల్గొన్నారు. తొలుత జెడ్పీ ఆవరణంలో అంబేద్కర్ గారి విగ్రహానికి జెడ్పీ సీఈఓ బీవీ సత్యనారాయణ, అధికారులు, అనధికారులు, దళిత నాయకులతో కలిసి చిన్న శ్రీను పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం భీమిలి నియోజకవర్గం, ఆనందపురం మండలం వేములవలస జంక్షన్లో గల అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అటు తర్వాత చీపురుపల్లి నియోజకవర్గంలో పర్యటించిన ఆయన మాజీ మంత్రివర్యులు, శాసన మండలి వైసీపీ విపక్ష నేత బొత్స సత్యనారాయణ కుమారుడు డాక్టర్ సందీప్ బాబు, కుమార్తె డాక్టర్ అనూష, మాజీ ఎంపీ బెల్లానతో కలిసి గరివిడి హరిజన వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. పూలమాలలు వేసి అంబేద్కర్ కు ఘన నివాళులు అర్పించారు. ఆయన ఆశయ సాధన దిశగా అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల మాట్లాడిన చిన్నశ్రీను ప్రపంచంలోనే ఘనత కలిగిన, స్వేచ్ఛా, సమానత్వ, ప్రజాస్వామ్యయుత రాజ్యాంగం లిఖించిన నిర్మాతగా అంబేద్కర్ మహనీయుడు ప్రజల హృదయాల్లో చిరస్థాయి గా నిలిచి ఉంటారని శ్లాఘించారు. ఈ దేశంలోని ప్రతీ పౌరుడు స్వేచ్ఛాయుత, ఆరోగ్య వంతమైన జీవనం జీవించాలాంటే ప్రతీ పౌరుడు విద్య, సమానత్వపు హక్కులను కలిగి ఉండాలని, వాటిని కాపాడాల్సిన బాధ్యత పాలకులపై ఉందన్నారు. ప్రజల మధ్య, ప్రాంతాల మధ్య తారతమ్య భేదాలు లేకుండా ప్రభుత్వాలు అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. తద్వారా ప్రతీ పౌరుడి వ్యక్తిగత జీవనం సరళంగా సాగుతుందని అన్నారు. ఒక వైపు ప్రపంచంలో అనేక దేశాలు యుద్ధాలతో అల్లాడుతున్నాయని, మరీ ముఖ్యంగా మన పక్కనే ఉన్న నేపాల్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల ప్రజల్లో అశాంతి రేకెత్తి, భయానక పరిస్థితుల్లో ఉన్నాయని గుర్తు చేశారు. కానీ ఆ పరిస్థితులకు భిన్నంగా భారత దేశం నేడు చాలావరకు స్వేచ్ఛ, శాంతితో ప్రశాంతంగా ఉండడం వెనుక కుల, మత, ప్రాంత వివక్షత లేని సమ సమాజ, నవ సమాజ నిర్మాణం దిశగా భారత దేశం పురోగమించాలని నాడు అంబేద్కర్ లిఖించిన పటిష్టమైన రాజ్యాంగమని ప్రశంసించారు. విభిన్న సంస్కృతులు, భాషలు, మతాలు, కులాలు, ప్రాంతాలు, ఆచారాలతో సమ్మిళతమై ఉన్న భారత్ లో ప్రతీ పౌరుడు స్వేచ్ఛాయుత, ఆరోగ్యకర జీవనం జీవించగలాగుతున్నాడంటే, అందుకు అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన జీవించే హక్కు, స్వేచ్ఛా హక్కు, విద్యా హక్కులే ప్రధాన భూమికలని పేర్కొన్నారు. మరో వైపు సుపరిపాలనను అందించేలా పటిష్టమైన ప్రజాస్వామ్య విధానాలను అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు. ప్రభుత్వాలు ప్రతీ పౌరుడి స్వేచ్ఛాయుత



జీవన,విద్య హక్కులను కాపాడుతూ, వారి వ్యక్తిగత జీవనాభివృద్ధికి , తద్వారా కుటుంబం సమాజం, ప్రాంతం, దేశం పురోగామి చెందే దిశగా పాలన సాగించాలని అదే అంబేద్కర్ నవ సమాజ నిర్మాణ ఆశయమని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన దిశగా పాలన సాగించిన నాడే దేశం మరింత సుభిక్షంగా ముందుకు సాగుతుందని చిన్నశ్రీను ఆకాంక్షించారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్న గండి రవికుమార్

**సబ్బవరం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** సబ్బవరం మండలం మొగలిపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో నిర్వహించిన బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతిలి సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమశీ మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి ఘన నివాళులు అర్పించేకార్యక్రమానికి వైయస్ఆర్ కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు చోడవరం నియోజకవర్గం పరిశీలకులు గండి రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అతి చిన్న వయసు నుండి అవమానాలు గురై సమాజంలో జరుగుతున్న అసమానతులపై అధ్యయనం చేసి. చిన్న లాంతర్ లైట్ పెట్టుకుని చదువుకుని అనేక డిగ్రీలు చేసినటువంటి వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి అని భారతదేశంలో ఉన్న తాడిత పీడిత బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసి కుటుంబాన్ని పిల్లలను త్యాగం చేసి ప్రపంచ మేధావుగా ఎదిగి భారత రాజ్యాంగాన్ని రాసే స్థాయికి వచ్చినటువంటి వ్యక్తిని మనం అందరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతులకు , వర్ధంతిలకు విగ్రహాలకు దండలేసి భోజనాలు ఏర్పాటు చేయటం కాదు అని అంబేద్కర్ చెప్పినటువంటి ఆలోచన విధానాన్ని ఆచరించి చూపాలని. మన పిల్లలు అంబేద్కర్ ఆలోచన విధానానికి అనుకూలంగా నడవాలని. యూత్ అంతా అంబేద్కర్ ఆశయాలకు



ఆదర్శంగా నిలిచినప్పుడు మాత్రమే ఆయన ఆశయాలకు సార్ధకత అవుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రేస్ పార్టీ నాయకులు సిరపరపు వాసు , యడ్ల నాయుడు , ఐడి బాబు , దొమ్మసి ఈశ్వరరావు , గండి ముత్యాలనాయుడు , బి వెంకట్ , పెందుర్తి కోటి , బంకపల్లి శంకర్ , యూత్కుర్రాళ్ళు , మహిళలు పాల్గొన్నారు

## నల్లగొండలో గ్రామసభ.. తాగునీరు, వ్యవసాయంపై ప్రత్యేక అధికారి సమీక్ష

**కొయ్యూరు , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** నల్లగొండ గ్రామపంచాయతీలో మంగళవారం ప్రత్యేక అధికారి పి.శివరామ ప్రసాద్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యల పై చర్చించి, ప్రజలకు పలు సూచనలు చేశారు. పీవీటీజీ గ్రామమైన బోయవుటలో ఎదురవుతున్న మంచినీటి సమస్యపై సభలో ప్రధానంగా చర్చించారు. సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. పంచాయతీ పరిధిలో ఇప్పటివరకు రైతు భరోసా అందని రైతులు వెంటనే ఈ-కేవైసీ పూర్తి చేయించుకోవాలని అధికారి సూచించారు. పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామాల్లో పప్పు ధాన్యాలు, రాజ్మా, చిక్కుడు వంటి పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. లాభదాయకమైన సాగు పద్ధతులను పాటించాలని కోరారు. ఎండలు



తీవ్రమవుతున్న నేపథ్యంలో, ఉపాధి హామీ పనులకు వెళ్లే శ్రామికులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పని ప్రదేశాల్లో వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. అంబేడ్కర్ జయంతి వేడుకలు గ్రామసభ ప్రారంభానికి ముందు డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఆయన పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశానికి అంబేడ్కర్ చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.అప్పారావు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## చింతపల్లి గ్రామ దేవత శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించిన మాజీ మంత్రి బాలరాజు

**చింతపల్లి , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతపల్లి గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయాన్ని ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు మంగళవారం సందర్శించారు. తీర్థ మహోత్సవాల ప్రారంభం సందర్భంగా ఆయన ఆలయానికి విచ్చేసి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అలంకరణలను, ఉత్సవాల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించిన బాలరాజు, నిర్వాహకుల కృషిని అభినందించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అలాగే తీర్థ మహోత్సవాలు శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించాలంటూ ఆకాంక్ష వ్యక్తం చేశారు. అనంతరం అక్కడికి తరలివచ్చిన భక్తులతో కొంతసేపు ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు పసుపులేటి వినాయకరావు జెడ్పిటిసి సభ్యులు పోతురాజు బాలయ్య పెడిరెడ్ల బేతాళుడు భాస్కరరావు పడాల శ్రీనివాసరావు, షేక్ ఖాసీంవల్లి తదితరులు పాల్గొన్నారు.



## డిజిటల్ పద్ధతిలో జనగణన వివరాలు నమోదు చేసుకోండి : తహశీల్దార్ మురళీబాబు



**కొయ్యూరు , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జనగణన గణనదారులు సూపర్‌వైజర్లకు నిర్వహిస్తున్న రెండో రోజు శిక్షణ కార్యక్రమం మంగళవారం విజయవంతంగా ముగిసింది. స్థానిక తహశీల్దార్ మురళీబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణకు పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.మొత్తం మూడు బ్యాచ్‌లుగా ఈ శిక్షణను నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ వెల్లడించారు. ప్రతి బ్యాచ్‌లో 45 మంది సిబ్బందికి ఈనెల 13 నుండి 22 తేదీ వరకు బ్యాచ్–1: 13, 14, 15,బ్యాచ్–2: 16, 17, 18,బ్యాచ్–3: 20, 21, 22 తేదీ వరకు శిక్షణ ఇస్తున్నట్లు తహశీల్దార్ మురళీబాబు తెలిపారు.

**స్వయం నమోదుకు అవకాశం:**

ఈ సందర్భంగా తహశీల్దార్ ముఖ్యమైన ప్రకటన చేశారు. ఏప్రిల్ 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు ప్రజలు తమ వివరాలను మొబైల్ యాప్ ద్వారా 'సెల్ఫ్ ఎన్యుమరేషన్' పద్ధతిలో స్వయంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ప్రజలు ఈ డిజిటల్ సదుపాయాన్ని వినియోగించుకుని తమ కుటుంబ వివరాలను పారదర్శకంగా నమోదు చేసుకోవాలని, దీనిపై గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని తహశీల్దార్ పేర్కొన్నారు.డిజిటల్ విధానంలో వివరాల నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది కృషి చేయాలని ఆయన ఆదేశించారు.

## రైతు బాంధవుడు బొడ్డేడ అచ్చన్ననాయుడు

**జీవితాంతం రైతుల అభ్యున్నతికి కృషి : ముత్యాల**



**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** రైతు బాంధవుడు మన అరబుపాలెం బొడ్డేడ అచ్చన్న నాయుడు అని ప్రముఖ సంఘ సేవకులు, పారిశ్రామికవేత్త, బిజెపి నాయకుడు ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) అన్నారు. మంగళవారం అనకాపల్లి పట్టణం స్థానిక డీసీఎంఎస్ ఆవరణలో ఉన్న బొడ్డేడ అచ్చన్న నాయుడు విగ్రహం వద్ద జయంతోత్సవాలు నిర్వహించారు. బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముత్యాల వెంకటేశ్వర పాల్గొని మాట్లాడుతూ రైతు బాంధవుడుగా మంచి పేరు గడించిన బొడ్డేడ అచ్చన్న నాయుడు నేటి రాజకీయ నాయకులకు ఆదర్శనీయులు అన్నారు. స్వాతంత్రం రాకముందే మన ప్రాంతంలో చక్కెర కర్మాగారాన్ని స్థాపించుటలో కీలకపాత్ర పోషించడం గొప్ప విషయమన్నారు. అనకాపల్లి కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షులుగా రైతులకు విశేష సేవలు అందించాలన్నారు. అచ్చన్న నాయుడు రైతులకు చేసిన సేవలను దృష్టిలో పెట్టుకొని అప్పటి సహకార శాఖ మంత్రి కోట్ల విజయ భాస్కర్ రెడ్డి డి సి ఎం ఎస్ ఆవరణలో అచ్చన్న నాయుడు విగ్రహం ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. మరొక అతిథి బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ బొడ్డెడ అచ్చన్న నాయుడు జీవిత చరిత్ర ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ గైపూరి రాజు, పోల మరశెట్టి నాగేశ్వరరావు, వి నర్సింగ్ యాదవ్, కపిరి తాతారావు, బొడ్డేడ శేషగిరి రావు,సీతా వెంకట రమణ, బొడ్డేడ బాస్కరరావు, కారు శాంత కుమార్ అంబేద్కర్, ఎం.వి.ఆర్ సైన్యం పాల్గొన్నారు.

# నాతవరం అభివృద్ధికి కేటాయింపులు, గంజాయి నిర్మూలనపై స్పీకర్ కీలక ఆదేశాలు

**నాతవరంలో పర్యటించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరియు హోంమంత్రి వంగలపూడి అనిత**

**నాతవరం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో మంగళవారం అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు మరియు రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత పర్యటించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఎస్సీ కాలనీలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పీఎం సూర్యఘర్ పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన సోలార్ గృహాన్ని ప్రారంభించడంతో పాటు, రూ. 7.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన నాతవరం, కృష్ణదేవిపేట, గొలుగొండ పోలీస్ స్టేషన్ భవనాలను వారు లాంఛనంగా ప్రారంభించారు.




**?పోలీస్ వ్యవస్థపై దిశానిర్దేశం**

సభలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, గంజాయి మరియు రౌడీయిజాన్ని ఉక్కుపాదంతో అణచి వేయాలని పోలీసులను ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణాలో ఏ పార్టీ వారు ఉన్నా వదిలిపెట్టే ప్రసక్తి లేదని, తన–పర భేదం లేకుండా కఠినంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే, అనుమతి లేకుండా విక్రయిస్తున్న ప్లాట్లపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. హోంమంత్రిగా అనిత సమర్థవంతంగా పనిచేస్తున్నారని ఆయన ప్రశంసించారు.

**అత్యాధునిక వసతులతో పోలీస్ స్టేషన్లు**

నూతనంగా ప్రారంభించిన మూడు పోలీస్ స్టేషన్ భవనాలను ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఒక్కో భవనానికి రూ. 2.50 కోట్ల చొప్పున నిర్మించారు. పది వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో, జీ ప్లస్ టూ పద్ధతిలో నిర్మించిన ఈ భవనాల్లో మహిళా పోలీసులకు రెస్ట్ రూమ్స్, బ్రీఫింగ్ హాల్, కంప్యూటర్ రూమ్, సిబ్బందికి డార్మిటరీ వంటి ఆధునిక వసతులు కల్పించారు. దీనివల్ల పోలీసు వ్యవస్థ ప్రజలకు మరింత చేరువవుతుందని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.

**నియోజకవర్గ అభివృద్ధికి భారీ నిధులు**

నియోజకవర్గ అభివృద్ధికి సుమారు రూ. 425 కోట్లు వెచ్చించినట్లు నేతలు వెల్లడించారు.

నాతవరం మండలానికి రూ. 45 కోట్లు, గొలుగొండ మండలానికి ఉపాధి హామీ, విద్యా, వైద్య రంగాల కింద భారీగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ఉచిత విద్యుత్‌తో పాటు ఆర్థిక ప్రయోజనం కూడా చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐజీ గోపీనాథ్, ఎస్పీ తుహిన్ సిన్హా, తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, జనసేన నియోజవర్గ ఇన్చార్జి సూర్యచంద్ర, టిడిపి నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.







# పూర్ణపాడు - లాబేసు వంతెన సాధన కోసం...కొమరాడ లో ప్రారంబమైన రిలే నిరాహార దీక్షలు

**జియ్యమ్మవలస , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** 20 ఏళ్లు గడిచిన పూర్తికాని పూర్ణపాడు లాభేసు వంతెన పూర్తిస్థాయిలో సాధించుకునే దిశగా సాధన కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం , కొమరాడ మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభమైంది. రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న సభ్యులకు సి.పి .ఎం పార్టీ జిల్లా అధ్యక్షులు గంగునాయుడు, కార్యదర్శి ఇందిరా చేతుల మీదుగా పూలదండలు వేసి దీక్షను ప్రారంభించారు. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంబేద్కర్ సృష్టించిన రాజ్యాంగాన్ని హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలకు పోరాటాలతో బుద్ధి చెప్పాలని గంగునాయుడు పిలుపునిచ్చారు. కొమరాడ మండలంలో తొమ్మిది పంచాయతీలు 40 గ్రామాలకు సంబంధించిన ఈ పూర్ణపాడు లాబేసు వంతెన పనులు 2006లో ప్రారంభించి నేటికి 20 సంవత్సరాలు అయినా, మూడు పిల్లర్లు కట్టలేక అటు పాలకులు ఇటు అధికారులు వదిలేసిన పూర్ణపాడు లాబేసు పూర్తిచేసే వరకు పోరాటం సాధన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఈ నెల 4 తేదీ నుండి 12వ తేదీ వరకు గ్రామాల్లో పాదయాత్ర ద్వారా ప్రచారం చేసి ప్రజలకు ఆహ్వానించారని తెలిపారు. గిరిజన ఓట్లు తో గెలిచి గ్రామం నుండి రాష్ట్రం వరకు వివిధ పదవులు పొందిన ఈ వంతెన పెండింగ్ పనులు కోసం ఏమాత్రం చిత్త శుద్ధి లేని పరిస్థితి ఉందని అన్నారు. 1996లో నాటు పడవ మునిగి 36 మంది చనిపోతే అప్పటి సిపిఎం పార్టీ ఎమ్మెల్యే మాత్రమే అసెంబ్లీలో వంతెన అవసర మని ప్రస్తావించి అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మూడు కోట్ల 25 లక్షలు రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ వంతెన అతి గతి లేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఏజెన్సీ గిరిజన ప్రజలపై ప్రభుత్వానికి అధికారులకు అంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. ప్రస్తుతం ఈ వంతెన పెండింగ్ పనులు ప్రారంభించకపోతే, మళ్లీ వర్షాకాలం వస్తే సంవత్సర కాలం పాటు మరి పనులు జరగవని, కాబట్టి ఈ పెండింగ్ పనులు ప్రారంభించాలని కోరారు.ఈ పోరాటం లో పార్టీలకు అతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ వంతెన పెండింగ్ పనులు పూర్తి చేసే విధంగా జరుగుతున్న ఈ పోరాటానికి ప్రజలు మరియు ప్రజా సంఘాల నాయకులు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు వాకాడ ఇందిరా, సిపిఎం పార్టీ కొమరాడ మండల కన్వీనర్ నాయకులు కొల్లి సాంబమూర్తి, గిరిజన సంఘం నాయకులు హిమరక రామారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గౌర్నాయుడు కెవిపిఎస్ నాయకుల ఆనంద రైతు సంఘం నాయకులు శివుని నాయుడు బాధిత గ్రామానికి చెందిన ప్రజలు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యానికి పునాదులు..బాబాసాహెబ్ అంబేద్కర్

## రాష్ట్ర మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి



**పార్వతీపురం ( సాలూరు ) , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 :** సాలూరు పట్టణ మున్సిపల్ కాంప్లెక్స్ ఆవరణలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నూతన విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. (షెడ్యూల్డ్ కాస్ట్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహాన్ని రాష్ట్ర మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ఆవిష్కరించారు. అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన బాబాసాహెబ్ విగ్రహాన్ని చూసి ప్రజలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా




"జై భీమ్" నినాదాలతో సాలూరు పట్టణం మారుమోగింది. మంత్రి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్య క్రమంలో భాగంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రసంగిస్తూ అంబేద్కర్ సేవలను కొనియాడారు. సమాజంలో అణచివేతకు గురైన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాంతం పోరాడిన మహనీయుడు అంబేద్కర్ అని ఆమె పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యుత్తమ రాజ్యాంగాన్ని భారత దేశానికి అందించి, ప్రజాస్వామ్యానికి పునాదులు వేసిన గొప్ప మేధావి బాబాసాహెబ్ అని కొనియాడారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కులమతాలకు అతీతంగా స్వేచ్ఛను, సమానత్వాన్ని ప్రసాదించిందని, నేడు అట్టడుగు వర్గాలకు న్యాయం జరుగుతుందంటే అది ఆయన రాసిన రాజ్యాంగం వల్లే సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఇ డబ్ల్యు ఏ ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భారత దేశం ఉన్నంత వరకు ప్రజల్లో అంబేద్కర్ చిరస్మరణీయుడు

## అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ స్పష్టం





**సబ్బవరం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** భారత దేశం ఉన్నంత వరకు ప్రజల్లో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ చిరస్మరణీయంగానే నిలిచి ఉంటారని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్ అన్నారు. అంబేద్కర్ 136 వ జయంతి సందర్భంగా ఆయన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే గండి. బాబ్జి తో కలిసి సబ్బవరం ఎస్సీ కాలనీలో అంబేద్కర్ నిలువెతు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సబ్బవరం దామోదర సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వ విద్యాలయ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇక్కడి డి ఎస్ ఎన్ ఎల్ యు ఉపకులపతి డా.. సూర్య ప్రకాశ్, రిజిస్ట్రార్ విశ్వచంద్రదేవ్ లు ముఖ్య అతిథులకు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా ఇక్కడి యూనివర్సిటీ యాజమాన్యం ఏర్పాటు చేసిన ఛార్జింగ్ ఆటో ను ఎంపి సిఎం రమేష్ ప్రారంభించారు.అందులోప్రయాణించారు. అనంతరం డి ఎస్ ఎన్ ఎల్ యు మూట్ కోర్ట్ హాల్లోవిద్యార్థులుతో ఏర్పాటు చేసినసమావేశంలో సిఎం రమేష్ మాట్లాడుతూ, అంబేద్కర్ గొప్ప దర్శినికుడని, ఆయన సమాజంలో సమానత్వం కోసం చేసిన కృషి వర్ణనా తీత మన్నా రు. విద్యార్థులు అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని ఉన్నత ప్రమాణాలు సాధించి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. అంతకు ముందు సమావేశానికి అధ్యక్షత వహించిన ఉపకులపతి ఆచార్య డి. సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ, అంబేద్కర్ జీవితాన్ని భారత రాజ్యాంగం తయారు చేయటానికి పడిన కష్టం వివరించారు. 71 కోర్సులు పూర్తి చేసిన అంబేద్కర్,ను ఒక పెద్ద ఎన్ సైక్లోపీడియా అభివర్ణించారు. సభ కు ముందు ముఖ్య అతిథులను ఘనంగా దుషాళువులు, వీణలు బహుకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో చొక్కాకుల వెంకటరావు, సాలాపు వెంకటేశ్వరరావు, గండి దేముడు, గండి ముత్యాల నాయుడు, కర్రి కనకరాజు, బలిరెడ్డి అప్పారావు, గొంప నరసింగరావు, గొర్లి రామునాయుడు, బైలపూడి దేముడు, రోమాల చంద్ర శేఖర్,బంతికోళ్ల పద్మ, బలిరెడ్డి అప్పారావు, పల్ల రమణ, పల్లె మంగరాజు, దొడ్డి ప్రకాష్, పిల్లల అప్పలనాయుడు, ఆకుల గణేష్,కర్రి నర్సింగ్ రావు, సీరం అప్పలరాజు, దుర్గినాయుడు, కోరాడ శ్రీనివాసరావు, టి శేఖర్ లు తదితరులు పాల్గొన్నారు.



# తెరువుపల్లి లో అంబేద్కర్ 135వ జయంతి

**ఎలమంచిలి టౌన్ , ఏప్రిల్ 14 (మనసు లో మాట) :** మున్సిపాలిటీ పరిధిలో చెరువు పెల్లి హరిజన కాలనీలో మంగళవారం నాడు అంబేద్కర్ జయంతి సందర్భంగా పలువురు పూలవమాలవేశ నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్ మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ ఏ ఒక్క వర్గానికో నాయకుడు కాదు సమస్త మానవాళికి దారి చూపిన మహనీయుడుఅని అన్నారు. భారత రాజ్యాంగ ముసాయిదా అధ్యక్షుడిగా ఉండి వివిధ దేశాలు తిరిగి ఈ అద్భుతమైన రాజ్యాంగాన్ని రచించారని అన్నారు, ఈరోజు మన ఆర్థిక వ్యవస్థ ఎంత పటిష్టంగా ఉంది అంటే దాని కారణం ఆ రోజు అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఒక కారణం అని అన్నారు అలాగే కార్మికులకు, మహిళలకు అన్ని రకాల హక్కులు రాజ్యాంగం చేసిందని కలుగజేసింది అని అన్నారు, ఎలమంచిలి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డి రవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు



ఎం వి ఆర్ రాహుల్,అనకాపల్లి నియోజ కవర్గ ఇన్చార్జి ఎం కోటేశ్వరరావు, కామిరెడ్డి పాత్రుడు నాయుడు, ఎలమంచిలి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగు మంత్రి సాయి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు నాగు మంత్రి శాంతి, డిసీసీ ప్రధాన కార్యదర్శి రావి రామ సత్యం , కాంగ్రెస్ పార్టీ నాయకులు బీసెట్టి మోహన్, కాండ్రేగులలక్ష్మణరావు, , కాండ్రేగుల వెంకట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**గాజువాక , ఏప్రిల్ 14 (మనసు లో మాట) :** పెద్ధగంట్యాడ ఫైర్ స్టేషన్ జంక్షన్ లో బాబు జగ్జీవన్ రావ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 135వ జయంతి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ సభ్యులు మాజీ శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి రాజమండ్రి పార్లమెంట్ ఇంచార్జ్ మాజీ శాసన సభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి విచ్చేసి విగ్రహానికి పూలమాలవేసి అనంతరం పేదలకు చీరల పంపిణీ చేసి అంబేద్కర్కి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మధ్యప్రదేశ్లో జన్మించి ఎన్నో కష్టాలు ఒడిదుడుకులను అధిగమించి కష్టపడి విద్య విద్యాభ్యాసం చేసి అలాగే వివిధ రాష్ట్రాల్లో వివిధ దేశాల్లో విద్యా వ్యాసం చేసి విద్య కే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి కష్టపడి రాజ్యాంగాన్ని రచించ డానికి ఎంతోమంది పెద్దలు నిపుణులు సలహాలు సూచనలు తీసుకుని రాజ్యాంగాన్ని నిర్మించడానికి అక్షరాల రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు ఆయన కృషిచేసి రాజ్యాంగాన్ని రచించారు అది పార్లమెంట్లో పొందుపరచడానికి అప్పట్లో బాబు జగజీవన్ ఎంపీగా వీళ్ళిద్దరూ కలిసి దీని రాజ్యాంగాన్ని పార్లమెంట్లో అమలుపరిచి వివిధ రాష్ట్రాల్లో వివిధ దేశాల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల కొరకు కృషిచేసి రిజర్వేషన్ల ఇప్పటికీ కొనసాగుతున్నాయి ఏ దేశం అయినా సరే ఇవే కొనసాగాలని చెప్పి అప్పట్లో బాబు జగజీవన్ రావు ఎంపీగా మరియు బిఆర్ అంబేద్కర్ కలిసి ఇద్దరూ కలిసి బలుగు బలహీన వర్గాల వారికి రెండు కళ్ళు లాంటి వారిని తిప్పల నాగిరెడ్డి , తిప్పల గురుమూర్తి రెడ్డి మాట్లాడడం జరిగింది మనం వీళ్ల చనిపోయిన సరే మనం వీళ్ళ వర్ధంతులు జయంతులు భావితరాలకి గుర్తుండేలాగా కృషి చేయాలని అన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సభాధ్యక్షులు గంట్యాడ గురుమూర్తి, మార్డుపూడి పరదేశి,తిప్పల అప్పలస్వామి, గంట్యాడ గోవిందరాజు, గంట్యాడ పైడ్రాజు,ములకలపల్లి పెంటారావు,గోందేశి మహేశ్వర్ రెడ్డి, పల్ల చిన్న తల్లి,గోందేశి శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ రాజారావు, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్, అందిబోయిన లక్ష్మి,కాకినాడ పెంటరావు, కాకినాడ సింహాచలం, కాకినాడ పెంటరావు, మార్డుపూడి రాము, గౌరుసు సత్యం రెడ్డి, టేకేటి శ్రీనివాస్, గంట్యాడ పైడికొండ, పిట్టా రెడ్డి, పెద్దిపూడి దుర్గారావు, కురందాసు వంశియాదవ్, పల్ల పెంటరావు, వాసు అప్పలరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ స్ఫూర్తి,ఆశయాల బాటలో అందరం పయనిద్దాం : ప్రగడ నాగేశ్వరరావు

**ఎలమంచిలి టౌన్ , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర రోడ్లు అభివృద్ధి కోపరేటివ్ చైర్మన్, నియోజవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు పిలుపునిచ్చారు మంగళవారం నాడు అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని పట్టణంలో మార్కెట్ జంక్షన్లో గల డా. బి ర్ అంబేద్కర్ గవిగ్రహానికి పూలవమాలవేసి నివాళులర్పించి, అనంతరం ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నిర్మాణంలోనే అంబేద్కర్ ఆశయాల సాధన ఉందని, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు బిఆర్ అంబేద్కర్ తనకు ఆదర్శం అనే చాటి చెప్పారని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే ఎన్టీఆర్ ప్రభోదం అంబేద్కర్ గారి స్ఫూర్తినుండి వచ్చిందేనని, నేషనల్ ఫ్రంట్ చైర్మన్గా ఉన్న ఎన్టీఆర్ ఉన్నప్పుడే అంబేద్కర్ కి భారతరత్న అవార్డు ప్రకటించారని, పార్లమెంట్ హాల్లో డాక్టర్ అంబేద్కర్ విగ్రహం నెలకొల్పి గౌరవించారని, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఎస్సీ, ఎస్టీ, బీసీ ముస్లిం మైనారిటీలకు రాజ్యాధికారం కోసం అంకితభావంతో కృషి చేస్తుందని, కె ఆర్ నారాయణను రాష్ట్రపతిగా, బాలయోగి ని లోక్సభ స్పీకర్ గా, మహేందర్ నాథ్ ను ఆర్థిక శాఖ మంత్రిగా, కాకి మాధవరావును ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా, ప్రతిభ భారతి ని శాసనసభ స్పీకర్గా నియమించడం జరిగిందని, జస్టిస్ పున్నయ్య కమీషన్ 42 సిఫార్సులను యధా విధంగా ఆమోదించారని, దేశంలోనే మొట్టమొదటిసారిగా ఎస్సీ ఎస్టీ కమిషన్ ఏర్పాటు, దళిత ఉద్యోగులకు ప్రమోషన్లు, సక్రమంగా సప్లై నిధులు వినియోగం, దళిత కాలనీలో మౌలిక సౌకర్యాల కల్పన, సంక్షేమ హాస్టల్లో ఏర్పాటు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లాంటి అనేక చర్యలను చేపట్టిందని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు అందరికీ గుర్తుండేలా తెలుగుదేశం ప్రభుత్వం రాజధాని అమరావతిలో 125 అడుగుల విగ్రహం నిర్మాణం చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి



మరియు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, పట్టణ అధ్యక్షులు గొర్లి శివన్నారాయణ మూర్తి, మండల అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు కొటారు సాంబశివ రావు, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్, ఆడారి రమణబాబు, మాజీ కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ,క్లస్టర్ ఇన్చార్జిలు బొద్దపు శ్రీనివాసరావు, కరణం రవికుమార్,దంట్ల వెంకటస్వామి,నమ్మి రమణ,దేవా నాగేంద్ర, కరెడ్ల మల్లికార్జున రావు,సేనాపతి తులసిరామ్ గొర్లి బాబురావు, భీసెట్టి చిన్నారావు,ఎద్దు శివ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దాం

## కాంగ్రెస్, బీఎస్పీ, సిపిఐ రెడ్ స్టార్, పార్టీల నేతలు



**జియ్యమ్మవలస , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** అంబేద్కర్ ఆశయాలు కొనసాగిద్దామని కాంగ్రెస్, బీఎస్పీ, సిపిఐ ఎమ్.ఎల్ రెడ్ స్టార్ జిల్లా నాయకులు అద్దాకుల చిన్నర్రావు, తాడంగి మిన్నారావు, తోట జీవన్న అన్నారు. మంగళవారం గుమ్మ లక్ష్మీపురం లో అంబేద్కర్ మహాశయుని 135వ జయంతి సందర్భంగా ఘనంగా ఉత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంబేద్కరిజం అంటే... పాలాభిషేకాలు కాదు - స్తుతి గీతాలు కాదు - మనువాద పాలకుల పంచన చేరటం కాదు - కులంలో కూరుకు పోవడం కాదు - ప్రజలను, ప్రజా ఉద్యమాలను చీలికలు చేయటం కాదన్నారు. అంబేద్కరిజం అంటే మతం కాదు - ప్రాంతం కాదు - కురచ సిద్ధాంతంతో కునారిల్లటం కాదు - కంఫర్టబుల్ లైఫ్ కు బందీలు కావడం కాదు - వ్యక్తిగత స్వార్థం కాదు - ఆధిపత్యం కాదు - అసమానతలు కాదు - మగ పెత్తనం కాదు - పదవుల కోసం పాకులాడటం కాదు - రాజ్యాంగ విధ్వంసకులకు బాసటగా నిలవటం కాదు - శత్రువుని మిత్రునిగా, మిత్రుడిని శత్రువుగా చూడటం కాదు - బానిస లక్షణాలతో జీవించటం కాదన్నారు. అంబేద్కరిజం అంటే... పే బ్యాక్ టు సొసైటీ సందేశాన్ని త్రికరణ శుద్ధిగా పాటించటం - కుల నిర్మూలనా దృక్పథం కలిగి ఉండటం - మనువాదానికి, మనువాద పాలకులకు వ్యతిరేకంగా, విశాల ప్రజారాశులను కూడగట్టటం - ప్రజల ఐక్యతే పరమావధిగా భావించటం - వ్యక్తిగత స్వార్థాన్ని తన దరిదాపులకు రాకుండా చేయటం - ఆధిపత్యం, అసమానతలు, పితృస్వామ్య విలువలను కూల్చివేయటం - అంధవిశ్వాసాలను తొలగించటం - జ్ఞాన జ్యోతులను వెలిగించటం అన్నారు. అంబేద్కరిజం అంటే... సమాజం కోసం ఎంత పెద్ద పదవులనైనా తృణ ప్రాయంగా త్యాగం చేయటం - భారత రాజ్యాంగ పరిరక్షణకు ఉద్యమించటం - శత్రువుని శత్రువుగా, మిత్రుడిని మిత్రుడిగా చూడటం - బహుజన రాజ్యాధికార లక్ష్యంతో పని చేయటం - బోధిసత్వ లక్షణాలతో అలరారటం - బుద్ధుని జ్ఞాన మార్గంలో ప్రయాణించటం - అవధులు లేని విశ్వజనీన ప్రేమను అందరికీ పంచటం - విశ్వ మానవుడిగా జీవించటమేనని అన్నారు . ఈ కార్యక్రమంలో బీఎస్పీ, కాంగ్రెస్ నాయకులతో పాటు సిపిఐ ఎమ్ ఎల్ రెడ్ స్టార్ జిల్లా నాయకులు గరుగుబిల్లి సూరయ్య, బిడ్డక రామ్మూర్తి, పి మోహన్ రావు, పాడి చిరంజీవి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.


## తామరం పంచాయతీలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



**మాకవరపాలెం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** మాకవరపాలెం మండలం తామరం పంచాయతీలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామంలో టిడిపి, వైసిపి నాయకులు, ప్రజలు కలిసి ఏకతాటిపైకి వచ్చి వేడుకలను నిర్వహించడం విశేషం. మండలంలోని 31 పంచాయతీల్లో కూడా అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కోసూరు శ్రీను, కోసూరు అప్పలనాయుడు, వైసిపి సీనియర్ నాయకుడు హరిబాబు, వైసిపి మాజీ ఉపసర్పంచ్ ప్రసాదు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని, సమాజ అభివృద్ధికి ఆయన చూపిన మార్గం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి గ్రామంలో ఐక్యతను ప్రతిబింబించింది.

## నేడు ఎలమంచిలిలో భారీ మహిళా సభ

### జిల్లా వ్యాప్తంగా మహిళలు పాల్గొనాలి : ద్వారపురెడ్డి పరమేశ్వరరావు



**అనకాపల్లి రూరల్ , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** ఎలమంచిలి మున్సిపాలిటీ కార్యాలయంలో జిల్లాలో ఉన్న మహిళలతో నారీ శక్తివందన అధినియం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు తెలిపారు. మంగళవారం జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వర రావుతో కలిసి ఒక ప్రయత్నంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారీ శక్తి వందన్ అధినియం మహిళల 33 శాతం రిజర్వేషన్ అంటే మహిళా శక్తికి గౌరవం, మహిళల స్వరానికి బలం, దేశ నిర్ణయాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించడమే ధ్యేయంగా భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పనిచేస్తున్నారన్నారు.మహిళా సాధికారతకు మరొక గొప్ప మైలురాయిగా తీసుకొచ్చిన చారిత్రాత్మక నిర్ణయం నారీ శక్తి వందన్ అధినియం కార్యక్రమమని, ఈ చట్టం ద్వారా మహిళలకు 33 శాతము రిజర్వేషన్ కల్పించడం అనేది కేవలం ఒక శాతం మాత్రమే కాదు, మహిళలకు రాజకీయాలు, పాలన, అభివృద్ధి, నిర్ణయాధికారంలో ముందుకు సువర్ణ అవకాశమన్నారు. ప్రతి మహిళకు గౌరవం, సమాన హక్కులు, నాయకత్వ అవకాశాలు కల్పించే చారిత్రాత్మక అడుగు. గ్రామ స్థాయి నుంచి దేశ స్థాయి వరకు మహిళల పాత్ర మరింత బలపడేలా ఈ చట్టం మార్గం సుగమం చేస్తుంది. ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని ప్రజలకు తెలియజేయడానికి మరియు మహిళల్లో మరింత అవగాహన కల్పించడానికి బుధవారం, సాయంత్రం 4 గంటలకు యలమంచిలి మునిసిపల్ కార్యాలయం వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి మహిళలు అధిక సంఖ్యలో హాజరై, మహిళా శక్తికి మద్దతు తెలపవలసిందిగా ఆయన కోరారు. "మహిళ బలపడితే కుటుంబం బలపడుతుంది - కుటుంబం బలపడితే దేశం బలపడుతుంది." అనేది తెలుగువారి సంస్కృతిలో భాగమన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ఎస్. రాయవరం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డా. బి. అర్ అంబేద్కర్ జయంతి వేడుకలు మంగళవారం మండలంలోని పలుగ్రామాలలో ఘనంగా నిర్వహించారు.పలు గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను కొనియాడారు. మండల కేంద్రమైన ఎస్. రాయవరం లోని తహశీల్దారు కార్యాలయంలో రివెన్యూసిబ్బంది అధ్వర్యంలో అంబేద్కర్ కు నివాళులర్పించారు ధర్మవరం హైస్కూల్ లో స్థానిక నేత అచ్యుత్ అధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. గోకులపాడు గ్రామంలో పిఆర్ టీయు నాయకులు అంబేద్కర్ జయంతి వేడుకలలో పాల్గొన్నారు. దార్లపూడి, పెద్దగుమ్ములూరు, కోరు ప్రోలు, లింగరాజుపాలెం, వెంకటాపురం, సర్వ సిద్ధి తదితర గ్రామాల్లో అంబేద్కర్ జయంతి



సందర్భ ంగా విగ్రహాలుకు పూలమాలలువేసి నివాళు లర్పించారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**పాడేరు రూరల్ , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ టి. నిశాంతి, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అమిత్ బర్దార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అధికారులు మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.

భారత రాజ్యాంగ రూపకర్తగా, సామాజిక న్యాయ సాధకుడిగా, పీడిత వర్గాల హక్కుల కోసం పోరాడిన మహానేతగా ఆయనను కొనియాడారు. "విద్య పొందండి, సంఘటితమవండి, పోరాడండి" అనే ఆయన సందేశం నేటికీ ప్రజలకు మార్గదర్శకమని తెలిపారు. మహిళా, కార్మిక హక్కుల కోసం చేసిన సంస్కరణలు విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ, జిల్లా ఏర్పాటు తర్వాత కలెక్టర్ పోలీస్ కార్యాలయాన్ని సందర్శించడం ఆనందంగా ఉందన్నారు. కలెక్టర్ టి. నిశాంతి మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి పోలీస్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులు

### అరకు ఎంపీ శ డా, తనూజా రాణి, మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు

**పార్వతీపురం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 :** పార్వతీపురం నియోజకవర్గం కేంద్రంలో నేడు స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు సారధ్యంలో నియోజకవర్గ వైసిపి శ్రేణుల సమక్షంలో ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ప్రధాన రహదారి ఇందిరా కాలనీ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా అరకు ఎంపీ సభ్యులు గుమ్మా తనూజా రాణి పాల్గొని అందరితో కలసి అంబేద్కర్



విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు, పార్టీ ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచ్లు, మాజీ కౌన్సిలర్ సభ్యులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజ్యాంగం ప్రమాదంలో ఉంది..బహుజనులే కాపాడాలి : బిఎస్పీ రాష్ట్ర నేత సోమురాంబాబు




**విజయనగరం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 :** అగ్రకులాల పార్టీలు అధికారంలో ఉండటం వల్ల భారత రాజ్యాంగాన్ని ప్రమాదంలో వుందని దాని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క బహుజనుడు మీద ఉందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జూన్ 5 ఇంచార్జ్ సోము. రాంబాబు పిలుపునిచ్చారు. .భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు బహుజన సమాజ్ పార్టీ విజయనగరం జిల్లా పార్టీ కార్యాలయంలో మంగళవారం విజయనగరం నియోజకవర్గ అధ్యక్షులు అర్జీ పైడిరాజు అధ్యక్షత ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి, జూన్ 5 ఇంచార్జ్ సోము. రాంబాబు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ మీద జరుగుతున్న దౌర్జన్యాలను ఆపేందుకు భారత రాజ్యాంగం కాపాడుకొని నిలబెట్టుకుంటేనే గాని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల మీద జరుగుతున్న దౌర్జన్యాలు, ధన, మన ప్రాణాల పై , దౌర్జన్యలు ,దోపిడీలు ఆగవని భారత రాజ్యాంగాన్ని మేనిఫెస్టోగా పెట్టుకొని నిర్మించిన బహుజన సమాజ్ పార్టీ వల్ల భారత రాజ్యాంగాన్ని భద్రత కలుగుతుందని బహుజనలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. బహుజన సమాజ్ పార్టీని అధికారంలో తీసుకొచ్చి అగ్రకులాలు పార్టీలను దించి ఓట్లు మావి సీట్లు మావే నినాదంతో బహుజన సమాజ్ పార్టీని బలోపేతం చేయాలని కోరారు. ఈ సభకు విచ్చేసిన ముఖ్య నాయకులు రాష్ట్ర కార్యదర్శి కోమ్ము .సోములు,జిల్లా ఉపాధ్యక్షురాలు కారు గౌరీ. సిటీ కన్వీనర్ మన్యాల.రాము, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఎం.ప్రకాష్ పొడుగు శంకరరావు. బి. అప్పా రావు. అర్జీ.క్రిష్ణ,బాలు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండలంలోని వాడవాడలా అంబేద్కర్ జయంతి వేడుకలు



**అచ్యుతాపురం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతిలో మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఎస్ ఈ జెడ్ దెబ్బపాలెం లో మాజీ సర్పంచ్ జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బయలపుడి శ్రీరామదాసు పూలమాలవేసి నివాళులు అర్పించారు ఎర్రవరంలో జనసేన పార్టీ నేత సుందరపు సతీష్ కుమార్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. గ్రామ నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మోసయ్యపేటలో అఖిలభారత 5వ సభ్యులు పూలమాలవేసి నివాళులు అర్పించారు మల్లవరంలో బిలా అప్పారావు అధ్యక్షతన జయంతి వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమంలో సుందరపు సతీష్ కుమార్ పాల్గొన్నారు అలాగే కాజీ పాలెం సచివాలయం లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పీల తులసీరామ్ అంబేద్కర్ కు పూలమాలవేసి నివాళులు అర్పించారు. హరిపాలెం, తిమ్మరాజుపేట, కొండకర్ల, ఉప్పవరం, చీమలపల్లి, ఆవ సోమవారం , ఆవరాజం, ఇరువాడ, పూడిమడక, మాటూరు, గొర్లె ధర్మవరం , దోసూరు, తంతడి, రాజన్నపాలెం, నుణపర్తి, దుప్పర్ల, రావిపాలెం, జంగలూరు, భోగాపురం, చోడపల్లి, ఎం జగన్నాథపురం, పెదపాడు, వెదురువాడ ,ఆర్ అండ్ ఆర్ కాలనీ, పూడి, తాలదిబ్బ, ఉద్దపాలెం, మడుతురు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు నాయకులు ఈ జయంతి ఉత్సవాలలో పాల్గొని అంబేద్కర్ కు ప్రత్యేక నివాళులు అర్పించారు.

# వాడవాడలా అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు..పాల్గొన్న శాసనసభ్యులు గణబాబు

**మల్కాపురం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** భారత రాజ్యాంగ నిర్మాత, దార్శనికుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు విశాఖ పశ్చిమ నియోజకవర్గం లో ప్రతి వార్డులో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్‌హో గణబాబు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం ఒక పోరాట పటిమ అని బాబాసాహెబ్ 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలోని రత్నగిరి జిల్లా, అంబవాడ గ్రామంలో జన్మించారని అణగారిన వర్గాల హక్కుల కోసం 1924లో బహిష్కృత హితకారిణి సభను స్థాపించి పోరాటం మొదలుపెట్టారు.

# సబ్బవరంలో" ప్రధానమంత్రి సూర్య గర్ యోజన" పథకాన్ని ప్రారంభించిన అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్

**సబ్బవరం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రధాన మంత్రి సూర్య ఘర్: ముఫ్త్ బిజిలీ యోజన కార్యక్రమం లో భాగంగా, సబ్బవరం మండలంలో ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు మరియు సౌర విద్యుత్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సి.ఎం. రమేష్ , పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు పెందుర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి హాజరయ్యారు. ఏపీఈపిడిసిఎల్ అధికారులతో కలిసి వారు లబ్ధిదారుల గృహాలపై ఏర్పాటు చేసిన సోలార్ ప్యానెల్స్‌ను పరిశీలించి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధికారుల భాగస్వామ్యం ఈ ఉత్సవంలో ఏపీఈపిడిసిఎల్ అనకాపల్లి సూపరెంటెంట్ ఇంజనీర్ గొప్పు ప్రసాద్ ,కసింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మురళీ కృష్ణ ,సబ్బవరం సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ నక్క సురేష్ , వివిధ విభాగాల అసిస్టెంట్



ఇంజనీర్లు ( మరియు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### పథకం యొక్క ముఖ్య ఉద్దేశాలు

సందర్భంగా అధికారులు మరియు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు: ఉచిత విద్యుత్ ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందే అవకాశం. ఆర్థిక వెసులుబాటు విద్యుత్ బిల్లుల భారం పూర్తిగా తగ్గడమే కాకుండా, అదనంగా ఉత్పత్తి అయిన విద్యుత్‌ను గ్రిడ్‌కు అమ్మి ఆదాయం పొందవచ్చు. భారీ సబ్సిడీ సోలార్ ప్యానెల్స్ ఏర్పాటుకు ప్రభుత్వం నుండి గరిష్టంగా సబ్సిడీ లభిస్తుంది. పర్యావరణ హితం కాలుష్యం లేని స్వచ్ఛమైన సౌర విద్యుత్ వినియోగం ద్వారా పర్యావరణ పరిరక్షణ. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకొని విద్యుత్ స్వయం సమృద్ధి సాధించాలని అధికారులు కోరారు.

# ఘనంగా అల్లూరి జిల్లా చింతపల్లిలో అంబేద్కర్ జయంతి

## అల్లూరి జిల్లా చింతపల్లిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు

**చింతపల్లి , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** ఏపీడబ్ల్యూజీఎఫ్ ఫెడరేషన్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఫెడరేషన్ అధ్యక్షులు పడాల శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ వేడుకలకు ఉమ్మడి జిల్లాల మాజీ మంత్రివర్యులు పసుపులేటి బాలరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే స్థానిక ఎస్సై వీరబాబు, జెడ్పీటీసి బాలయ్య, సంఘం నాయకులు బేతాళుడు, మాజీ సర్పంచ్ పుష్పలత తదితర ప్రముఖులు మరియు అనేక మంది స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి బాలరాజు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు. “దేశానికి ఆయన





చేసిన సేవలు అపారమైనవి. సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే విలువలను భారత రాజ్యాంగంలో ప్రతిష్టించి, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు అంబేద్కర్ . ఆయన గురించి ఎంత చెప్పినా తక్కువే” అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షులు వల్లి, సంయుక్త కార్యదర్శి సోమరాజు పెద్దలకు మొక్కలు బహుకరించారు. పర్యావరణ పరిరక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ పత్రికా సోదరులు నూనె రమేష్ రామకృష్ణ ఆర్కే బాలు మద్దెల శివ విష్ణుమూర్తి విద్యాసాగర్ రమేష్ పాల్గొన్నారు


# గెడ్డం బుజ్జి ని సత్కరించిన ఎస్. రాయవరం జనసేన నాయుకులు

**ఎస్. రాయవరం , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడుగా నియమితులైన జనసేన పార్టీ సీనియర్ నాయకులు, పాయక రావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి గెడ్డం బుజ్జిని మంగళవారం ఎస్ రాయ వరం మండలం యూత్ అధ్యక్షుడు లింగంపల్లి జ్యోతి కుమార్ ఆధ్వర్యంలో ఎస్ రాయ వరం మండలం జనసేన నాయకులు, జనసైనికులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా శాలువాతో



సత్కరించి, జ్ఞాపికను అందచేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాలేం రాజు, జంగులూరు జనసేన అధ్యక్షులు గొర్లి సతీష్, కొత్త పోలవరం జనసేన అధ్యక్షులు ధూళి కార్తీక్, చిన్నగుమ్ములూరు ఉప అధ్యక్షులు దాసరి ప్రసాద్ ,బల్లంకి రాజు అంతర్వేది రమణ(చిన్న),శానాపతి నాని ,కోలాంటి మురళి , శానాపతి దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## పార్వతీపురంలో అంబేద్కర్ జయంతి వేడుకల : మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఘన నివాళులు



**పార్వతీపురం , (మనసులో మాట) జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా పార్వతీపురంలో అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సామాజిక సంస్కర్తగా, న్యాయవేత్తగా విశిష్ట స్థానాన్ని సంపాదించారని తెలిపారు. 1891 ఏప్రిల్ 14న మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మా ప్రాంతంలో జన్మించిన అంబేద్కర్ గారు జీవితాంతం కుల వివక్ష, అస్పృశ్యత నిర్మూలన కోసం పోరాడారని గుర్తుచేశారు. ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించాలనే ఆశయంతో ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు ఇతర వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. అంబేద్కర్ "సమానత్వం -- ఐక్యత" భావజాలాన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని, దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అంబేద్కర్ ఆశయాలను సాకారం చేయడం ప్రతి భారతీయుడి బాధ్యత ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తోయిక జగదీశ్వరి, జిల్లా కలెక్టర్ డా ఎన్ ప్రభాకర రెడ్డి, పార్వతీపురం శాసన సభ్యులు బొనెల.విజయచంద్ర, పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయ కృష్ణ, అరకు పార్లమెంటరీ ఇంచార్జ్ తేజవతి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దొంకడ రామకృష్ణ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నివాళులర్పిస్తూ వారి చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం సబ్ కలెక్టర్ ఆర్ వైశాలి, వివిధ సంఘాల నాయకులు, ప్రజలు అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**పాయకరావుపేట, ఏప్రిల్ 14 (మనసులో మాట) :** పాయకరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు, టిడిపి పట్టణ అధ్యక్షుడు యాళ్ళ వరహాల బాబు,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి,తోట నగేష్,గొర్రెల రాజబాబు, పెదిరెడ్డిశ్రీను,మజ్జూరినారాయణరావు,గుటూరు శ్రీను, జనసేన పట్టణ అధ్యక్షుడు ఆచంట దొర,టిడిపి యూత్ అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,నారపురెడ్డి పద్మవతి, బోడపాటి శ్రీను,చిరుకూరి పేర్రాజు,ఆది,వేములపూడి అప్పారావు పెద్ద ఎత్తున కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ పథకంతో ఎస్సీ, ఎస్టీ గృహాలకు 'సౌర' వెలుగులు

- విశాఖ జిల్లాలో 3,595 మంది లబ్ధిదారులకు సోలార్ ప్యానెల్స్ కేటాయింపు
- లబ్ధిదారులపై పైసా భారం పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత
- నాబార్డ్ లోన్, కేంద్ర సబ్సిడీతో అమలవుతున్న వినూత్న పథకం
- జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



**విశాఖ సిటీ , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** చినవాల్తేరులోని రెల్లివీధిలో పథక లబ్ధిదారుడు ఆకుల సుధాకర్ గృహంపై ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్‌ను మంగళవారం స్థానిక ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, ఏపీ ఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్ తో కలిసి జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న "పీఎం సూర్య ఘర్: ఎస్సీ-ఎస్టీ సోలరైజేషన్" పథకం విశాఖ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోందని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలిపారు.ఒక్కో గృహానికి 2 కిలోవాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు సుమారు 1.1 నుండి 1.2 లక్షల రూపాయల ఖర్చు అవుతుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం 60,000 రూపాయల సబ్సిడీ అందిస్తుండగా, మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం నాబార్డ్ ద్వారా రుణం పొంది భరిస్తోందని తద్వారా లబ్ధిదారులకు ఇది పూర్తిగా ఉచితంగా లభిస్తుందని అన్నారు. ?2 కిలోవాట్ల ప్లాంట్ ద్వారా నెలకు సుమారు 240 యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఎస్సీ, ఎస్టీలకు ప్రస్తుతం అందుతున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం యథావిధిగా కొనసాగుతుందని, ఉత్పత్తి అయిన విద్యుత్‌ను 'గ్రాస్ మీటరింగ్' ద్వారా గ్రిడ్‌కు అనుసంధానిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్ మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో ఇప్పటివరకు 3,595 మంది లబ్ధిదారులను గుర్తించి, 7.19 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్‌లను కేటాయించడమైనదని. దీని కోసం మొత్తం 41.35 కోట్ల రూపాయలను వెచ్చించనున్నట్లు వెల్లడించారు.ఈ సోలార్ ప్లాంట్ల కాలపరిమితి 25 ఏళ్లు ఉంటుందని, దీనివల్ల విద్యుత్ బిల్లుల భారం తగ్గడమే కాకుండా పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈపీడీసీఎల్ అధికారులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# విశాఖ జిల్లాను సౌర విద్యుత్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

- ఎంవిపిలోని ఛాలెంజ్డ్ పాఠశాలలో 5కెవి సోలార్ ప్రాజెక్టు ప్రారంభోత్సవంలో ఎంపీ శ్రీ భరత్
- పీఎం సూర్య ఘర్ పథకంలో ఆంధ్రప్రదేశ్ వినూత్న అడుగు : జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్



**విశాఖ సిటీ , ఏప్రిల్ 14 (మనసులో మాట) :** విశాఖపట్నం జిల్లాను సౌర విద్యుత్ హబ్‌గా తీర్చిదిద్దుతామని, ఆ దిశగా ఇప్పటికే పలు రకాల చర్యలు తీసుకున్నామని స్థానిక ఎంపీ శ్రీ భరత్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఎంవిపిలోని హెలెన్ కెల్లర్ విజువల్లీ ఛాలెంజ్డ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 5కెవి సోలార్ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుతో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీ భరత్ మాట్లాడుతూ భారతదేశాన్ని ఇంధన రంగంలో స్వయం సమృద్ధిగా మార్చడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎం సూర్యఘర్' పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న అస్థిర పరిస్థితులు, ఇంధన సంక్షోభాల దృష్ట్యా మన దేశం సొంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. సాధారణంగా యూనిట్ విద్యుత్ ధర 6 రూపాయలు ఉండగా, సోలార్ ప్యానెల్స్ ద్వారా అది కేవలం 2 రూపాయలకే లభిస్తుందని, ఇది సామాన్యులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. 1 కిలోవాట్ సోలార్ ప్లాంట్‌కు 30 వేల రూపా యలు, 3 కిలోవాట్లకు 78 వేల రూపాయల వరకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ అందిస్తోందని, మిగిలిన మొత్తానికి కేవలం అర్ధ రూపాయి వడ్డీతో బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. జగజ్జీవన్ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందుతున్న ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు, కేంద్ర సబ్సిడీ పోగా మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఉచితంగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేస్తోందని వివరించారు. రాష్ట్రంలో విశాఖ జిల్లా ప్రస్తుతం 10 వేల కనెక్షన్లతో నాలుగో స్థానంలో ఉందని, రాబోయే రోజుల్లో మొదటి స్థానంలో నిలిచేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. అపార్ట్‌మెంట్‌లలో ఉండేవారు కూడా ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చన్నారు. శివాజీ పార్క్ వాకర్స్ అసోసియేషన్ వారు స్కూల్‌కు కంప్యూటర్లు అందించడం, అలాగే వాట్సన్ గ్రూప్ సహకారంతో స్కూల్‌లో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి స్ఫూర్తిదాయక మని ఎంపీ పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ మాట్లాడుతూ విశాఖపట్నంలోని అంధుల పాఠశాల కోసం వాట్సన్ గ్రూప్ వారి సహకారంతో పీఎం సూర్యఘర్ పథకం క్రింద సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఇది రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలకు స్వచ్ఛంద సంస్థల మద్దతు తోడైతే, ఆ పథకాల ఫలాలు పదింతలు ఎక్కువగా ప్రజలకు చేరుతాయని అన్నారు. ఇంత మంచి కార్యక్రమం చేస్తున్నందుకు సొసైటీని, సొసైటీని సపోర్ట్ చేస్తున్న ఇక్కడ ప్రజలందరినీ కూడా అభినందిస్తున్నానని అన్నారు. ఈ సందర్భంగా హెలెన్ కెల్లర్ సొసైటీ వారు స్టడీ సర్కిల్ గురించి అడిగినదానికి సమాధానం ఇస్తూ ప్రభుత్వం తరఫున ఎటువంటి సపోర్ట్ కావాలన్నా 100% మేము గవర్నమెంట్‌తో మాట్లాడి ఏర్పాటు చేస్తామన్నారు. చాలా మంచి ఉద్దేశం, మీరు ఖచ్చితంగా ఇనిషియేటివ్ తీసుకోండి, 100% ప్రభుత్వం సపోర్ట్ చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ ఇటువంటి మహా పర్వదినాన హెలెన్ కెల్లర్ విజువల్లీ ఛాలెంజ్డ్ స్కూల్‌లో 5కెవి సోలార్ పవర్ ప్లాంట్ ను వాట్సన్ గ్రూప్ వారి సహకారంతో ఏర్పాటు చేయడం, దాన్ని ఈరోజు ఎంపీ, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం అనేది చాలా శుభపరిణామని పేర్కొన్నారు. ?ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఈ సోలార్ పవర్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చి అనేక లక్షల సోలార్ యూనిట్స్ ఎక్స్‌ట్రా శాంక్షన్ తీసుకు రావడం జరిగిందన్నారు. దీన్ని మనమందరం సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రముఖులం తా డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించు కున్నారు. కార్యక్రమంలో ఏపీ ఈపీడీసీఎల్ సిఎండి పృథ్వీతేజ్, రైజింగ్ హెలెన్ కెల్లర్ సొసైటీ ప్రెసిడెంట్ రమణ, సెక్రటరీ వెంకటేశ్వరరావు, 18 వ వార్డు కార్పొరేటర్, విద్యుత్ శాఖ అధికారులు శివాజీ పార్క్ వాకర్స్ అసోసియేషన్ మెంబర్స్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

